teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

## ప్రైవేట్ ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంపుకు నిర్ణయం

కొత్తగా ఏర్పాటయ్యే హాస్పిటళ్లకు ఈ టరిఫ్ వర్తింపు

పడకలు వారీగా ఫీజులు నిర్ణయించాలని ఆలోచన




.. వివరాలు 2లో

ములుగు | సంపుటి : 03 | సంచిక : 177 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | బుధవారం | 23 అక్టోబర్ 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## రవాణాశాఖపై సర్కార్ ఫోకస్

రాష్ట్రంలో పలుచోట్ల డీబీఏలపై అవినీతి ఆరోపణలు

ఆరోపణలు గల డీబీఏల తొలగింపుకు సన్నాహాలు




తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 22 (తీన్మార్ న్యూస్): రవాణాశాఖలో డీబీఏ (డేటా బేస్ అడ్మినిస్ట్రేటర్) లు ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన రాష్ట్రంలోని ప్రతి ఆర్టీవో ఆఫీసులో పనిచేస్తున్నారు. ఓ ప్రైవేటు ఏజెన్సీ ద్వారా రిక్రూట్ అయిన వారు రవాణాశాఖలో విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల కాలంలో డీబీఏలపై అవినీతి ఆరోపణలు వచ్చాయి. మహబూబాబాద్ జిల్లా ఆర్టీఏ ఆఫీసులో పనిచేస్తున్న డీబీఏ సురేశ్ మద్యం సేవిస్తూ విధులు నిర్వహిస్తున్న వీడియో వైరల్ కావడంతో ప్రభుత్వం అతడిని తొలగించింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆర్టీఏ ఆఫీసుల్లో పనిచేస్తున్న డీబీఏ, ఇతర సిబ్బందిపై సర్కారు నిఘాపెట్టింది. రవాణాశాఖపై ప్రత్యేక దృష్టి పెట్టి..ఎవరిపై ఆరోపణలు ఉన్నాయనే

మిగతా 2 లో




# రోడ్డుపై పోలీస్ కానిస్టేబుల్స్ కుటుంబాలు ధర్నా

### సెలవులు ఇవ్వకుండా దూరం చేస్తున్నారని ఆరోపణలు

### ఒకే రాష్ట్రం, ఒకే పోలీస్ నినాదంతో రోడ్డుపై బైఠాయింపు

వరంగల్ జిల్లా, అక్టోబర్ 22 (తీన్మార్ న్యూస్): ప్రాణాలు పణంగా పెట్టి శాంతిభద్రతలను కాపాడే చిరుద్యోగులు వారంతా. ప్రజల మాన, ప్రాణాలను కాపాడే పోలీసులకే సెలవులు దొరకని పరిస్థితి రాష్ట్రంలో నెలకొంది. దీంతో బాధిత కుటుంబాలు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతున్నారు. తాజాగా కానిస్టేబుల్స్‌తో వెట్టిచాకిరి చేయిస్తూ కనీసం సెలవులు కూడా ఇవ్వకుండా కుటుంబాలకు దూరం చేస్తున్నారని ఆరోపిస్తూ వరంగల్ జిల్లాలోని

మిగతా 2 లో





# ఇందిరమ్మ ఇండ్ల పంపిణికి అర్హుల ఎంపికకు యాప్

గత లబ్ధిదారుల వివరాలతో రూపొందిస్తున్నట్లు సమాచారం

రాష్ట్రాలకు స్పష్టమైన ఆదేశాలు జారీ

తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 22 (తీన్మార్ న్యూస్): ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిరుపేదలకు రేవంత్ సర్కార్ ఇందిరమ్మ ఇళ్లను కేటాయించేందుకు శ్రీకారం చుట్టబోతోంది. ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇళ్ల చొప్పున రాష్ట్రంలో 4 లక్షలకు పైగా ఇందిరమ్మ ఇళ్లను సిద్ధం చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది. అయితే, లబ్ధిదారుల్లో నిజమైన

మిగతా 2 లో



## డిజిటల్ క్రాప్ సర్వే పేరుతో ఏఈఓలను వేధించడం తగదు

### సర్వేకు ఒప్పుకోలేదని సస్పెండ్ చేయడం దారుణం

హైదరాబాద్, అక్టోబర్ 22 (తీన్మార్ న్యూస్): డిజిటల్ క్రాప్ సర్వే పేరుతో ఏఈఓలను వేధించడం తగదు. సర్వేకు ఒప్పుకోలేదని 150 మంది ఏఈఓలను సస్పెండ్ చేయడం దారుణమని మాజీ వ్యవసాయా శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ ఒక ప్రకటనలో ఖండించారు. కేంద్ర ప్రభుత్వ

మిగతా 2 లో

# గ్రూప్-2, గ్రూప్-3 పరీక్షలు వాయిదా వెయ్యాలి

### ఎస్సీ వర్గీకరణతో ఉద్యోగ అవకాశాల్లో న్యాయం చేయాలి

### ఎస్సీ సామాజిక విద్యార్థులు సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ

రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు జరిగే వరకు గ్రూప్-2, గ్రూప్-3 పరీక్షలను వాయిదా వేసి న్యాయం చేయాలని ఎస్సీ సామాజిక విద్యార్థులు సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు.



హైదరాబాద్, అక్టోబర్ 22 (తీన్మార్ న్యూస్): రాష్ట్రాలు వర్గీకరణను అమలు చేయాలని భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఏడుగురు సభ్యులు ధర్మాసనం చారిత్రాత్మక తీర్పు ఇచ్చిన నేపథ్యంలో సీఎం రేవంత్ వర్గీకరణ తక్షణమే అమలు చేస్తామని.. త్వరలో జరుగబోయే పరీక్షల్లోనూ వర్గీకరణ అమలు చేస్తామని అసెంబ్లీలో ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలులో న్యాయపరమైన చిక్కులు రాకుండా

మిగతా 2 లో




## కేంద్ర ప్రభుత్వ సంస్థకు ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతలు

### ఎన్ఐసికి అప్పగిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ

హైదరాబాద్, అక్టోబర్ 22 (తీన్మార్ న్యూస్): ధరణి పోర్టల్ లోని భూముల రికార్డుల నిర్వహణ బాధ్యతలను ప్రభుత్వం ప్రైవేట్ కంపెనీ నుంచి కేంద్ర ప్రభుత్వ సంస్థ నేషనల్ ఇన్‌ఫర్మేటిక్స్ సెంటర్‌కు అప్పగిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గత నెల వరకు బాధ్యతలు

మిగతా 2 లో



## డిమాండ్ల సాధనకు కార్యాచరణ ప్రకటించిన ఉద్యోగుల జేఏసీ

28న సీఎంకి, సీఎస్ కి కార్యాచరణ లేఖలు ఇవ్వనున్న నాయకులు

డిమాండ్స్ పరిష్కరించకపోతే సమ్మెకు పిలుపునిస్తాం:జేఏసీ

హైదరాబాద్, అక్టోబర్ 22 (తీన్మార్ న్యూస్): తమ డిమాండ్ల సాధనకు చేయబోయే కార్యాచరణను ప్రకటించింది తెలంగాణ ఉద్యోగ జేఏసీ తెలంగాణ ఉద్యోగుల జేఏసీ జనరల్ సెక్రెటరీ ఏలూరి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ

మిగతా 2 లో



## రాష్ట్రంలో రాబోయే రెండురోజులు మోస్తరు వర్షాలు

### హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి

హైదరాబాద్, అక్టోబర్ 22 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో రాబోయే రెండురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆ తర్వాత పొడి వాతావరణం ఏర్పడే

మిగతా 2 లో



## రూ. 10 కాయిన్ తీసుకోవడాన్ని నిరాకరిస్తే నేరం

రోజువారీ లావాదేవీలకు ఈ కాయిన్స్ ఉపయోగించచ్చు

ఆర్బీఐ ఉత్తర్వుపై అవగాహన కల్పించేందుకు చర్యలు

తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 22 (తీన్మార్ న్యూస్): రూ. 10 కాయిన్ ఇస్తే ఇప్పటికీ తీసుకోవడానికి వెనుకడుగు వేసే వారు చాలా మంది ఉన్నారు. కాయిన్ చెల్లదంటూ ఓ ప్రచారం జరుగుతూనే ఉంది. ఇప్పటి వరకు ఈ కాయిన్‌కు చెల్లదని ఆర్బీఐ అధికారికంగా ఎప్పుడూ ప్రకటించలేదు. అయితే ప్రజల్లో మాత్రం ఓ అపోహ మాత్రం ఉంటోంది. అయితే రూ. 10 కాయిన్

మిగతా 2 లో

## రాష్ట్రంలో 12 మంది ప్రధానోపాధ్యాయులు సస్పెండ్

10 మంది మహబూబ్ నగర్ నుండి ఉండడం గమనార్హం

రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ కీలక నిర్ణయం

.. వివరాలు 2లో



## రూ. 49 కోట్ల అంచనాతో అసెంబ్లీకి మరమ్మతులు

అసెంబ్లీ, కౌన్సిల్ ఒకే దగ్గర ఏర్పాటు

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడి

.. వివరాలు 2లో



## చిన్న జిల్లాను చింత లేని జిల్లాగా తీర్చిదిద్దాలి

అన్ని శాఖల అధికారులు ఒకే కుటుంబంలా పనిచేయాలి

రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ (సీతక్క)

16

# ఇందిరమ్మ ఇండ్ల పంపిణీకి అర్హుల ఎంపికకు యాప్



మొదటి పేజీ తరువాయి

అర్హులను గుర్తించేందుకు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కోసం రూపొందించిన ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తీసుకురానుంది. గతంలో ఇళ్ల విషయంలో ప్రభుత్వం నుంచి లబ్ధి పొందిన వారి వివరాలు ఆ యాప్‌లో కనిపించనున్నాయి. దీంతో ఆటోమెటిక్‌గా అర్హులైన వారి దరఖాస్తులను మాత్రమే యాప్ తీసుకుని అనర్హుల దరఖాస్తులను ఆటోమెటిక్‌గా రిజెక్ట్ చేయనుంది. అయితే, రాష్ట్రంలోని ఓ జిల్లాను పైలెట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేసుకుని అధికారులు యాప్ నుంచి సర్వేను ప్రారంభించనున్నారు. కాగా, ఇప్పటికే ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో ఇళ్లు లేని నిరుపేదల నుంచి దరఖాస్తులను స్వీకరించింది. వాటి ఆధారంగా అధికారులు గ్రామాల్లో యాప్ ద్వారా సర్వే నిర్వహించి అర్హులను గుర్తించనున్నారు. అదేవిధంగా మరోవైపు ఇందిరమ్మ కమిటీ గైడ్‌లైన్స్‌ను సర్కార్ విడుదల చేసింది. గ్రామ, పట్టణ స్థాయి కమిటీలను ఏర్పాటు చేయనుంది. నిరుపేదలకు పక్కా ఇళ్లను నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకాన్ని ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా అర్హుల ఎంపికకు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన యాప్‌లోని విధివిధానాలు పాటించాలని రాష్ట్రాలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. దీంతో కేంద్రం నుంచి పెద్ద ఎత్తున పీఎంఏవై నిధులు రాబట్టేందుకు రేవంత్ సర్కార్ ఆ యాప్ గైడ్‌లైన్స్ పాటించాలని నిర్ణయం తీసుకుంది.

## రోడ్డుపై పోలీస్ కానిస్టేబుల్స్ కుటుంబాలు ధర్నా




మొదటి పేజీ తరువాయి

నాలుగో బెటాలియన్ వద్ద పోలీస్ కానిస్టేబుల్స్ కుటుంబాలు ధర్నా చేపట్టారు. ఒకే రాష్ట్రం, ఒకే పోలీస్ నినాదంతో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వెంటనే కానిస్టేబుల్స్‌కు వెట్టి చాకిరి నుంచి విముక్తి కల్పించాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కాగా, రోడ్డుపై బైఠాయించడంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

## రవాణాశాఖపై సర్కార్ ఫోకస్

మొదటి పేజీ తరువాయి

వివరాలు సేకరించింది. అందులో భాగంగానే 56 మందితో లిస్టు తయారుచేసినట్టు సమాచారం. విడతల వారీగా విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న వారికి ఉద్వాసన పలుకుతున్నట్టు తెలిసింది. ఇప్పటికే పాతిక మందిని తొలగించినట్టు సమాచారం. ఆర్టీఏ ఆఫీసుల్లో ఔట్ సోర్సింగ్ వారు ఏండ్ల తరబడి ఒకే చోట పనిచేస్తున్నారు. వారికి ట్రాన్స్‌ఫర్స్ ఉండకపోవడంతో ఎక్కడ ఏం జరుగుతుందో తెలుసు. ఏ ఆఫీసర్ వచ్చిన వారిని గుప్పిట్లో పెట్టుకుంటున్నారనే ఆరోపణలున్నాయి. అంతేకాదు ఆఫీసర్ లేకపోయినా ఆఫీసులో పనులు వారే చక్కబెడతారని విమర్శలున్నాయి. దీనికి తోడు డ్రైవింగ్ లైసెన్స్, వాహనాల ఆర్సీ, ఫ్యాన్సీ నంబర్ల కేటాయింపుల్లోనూ ఆరోపణలున్నాయి. అందుకోసం చేతివాటం ప్రదర్శిస్తున్నారని, దీంతో రవాణాశాఖ అభాసుపాలవుతుందని కొంతమంది ఆఫీసర్లే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రత్యేక దృష్టి సారించింది. అవినీతి, అరోపణలకు చెక్ పెట్టాలని భావించి ఎవరిపై ఆరోపణలు వస్తున్నాయనే వారిపై ఫోకస్ పెట్టింది. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులే కారణమని భావించిన సర్కారు వారిపై వేటుకు రంగం సిద్ధం చేసింది. విడతల వారీగా చెక్ పెట్టనుంది. స్వయంగా ఔట్ సోర్సింగ్ ఏజెన్సీనే లిస్టు తయారు చేసి ప్రభుత్వానికి ఇవ్వడంతో దశలవారీగా తొలగింపు ప్రక్రియ చేపడుతున్నారు. రాష్ట్రంలోని ఆర్టీఏ ఆఫీసులకు లెటర్ వెళ్లిన వెంటనే అక్కడి సంబంధిత అధికారులు డీబీఏలను తొలగిస్తూ సంబంధిత ఉత్తర్వులను ఇస్తున్నారు.

## గ్రూప్-2, గ్రూప్-3 పరీక్షల వాయిదా వెయ్యాలి

మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర ప్రభుత్వం 12/10/2024 రోజున జస్టిస్ షమీం అక్తర్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేసి 60 రోజుల్లో నివేదిక ఇవ్వాలని జీవో జారీ చేసిందన్నారు. ఈ క్రమంలో దాదాపు ఎన్నో ఏళ్ల నుంచి వర్గీకరణ ఫలాలకు దూరంగా వివక్షకు గురవుతున్న ఎస్సీ సామాజిక ఉపకులాలకు గొప్ప అవకాశం వర్గీకరణ అని తెలిపారు. వర్గీకరణ అమలులోకి వచ్చిన తర్వాతే రాబోయే గ్రూప్-3, గ్రూప్-2 పరీక్షలు నిర్వహించాలని.. ఎస్సీ సామాజిక వర్గ ఉపకులాలకు రిజర్వేషన్లు దక్కేలా చేయాలని కోరారు. ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ప్రకారం రాబోయే నోటిఫికేషన్‌లో ఇంత పెద్ద మొత్తంలో ఖాళీల సంఖ్య ఉండకపోవచ్చని.. వర్గీకరణ అమలు జరిగే వరకు పరీక్షలు వాయిదా వేయాలని అదనంగా పోస్టులు కలిసి మిగతా సామాజిక వర్గాలకు న్యాయం చేయాలని కోరారు.

## డిజిటల్ క్రాప్ సర్వే పేరుతో ఏఈఓలను వేధించడం తగదు

మొదటి పేజీ తరువాయి

ఆదేశాల నేపథ్యంలో పక్క రాష్ట్రాల్లో ఏజెన్సీలు, ఇతర శాఖల సహాయంతో కేంద్ర ఇచ్చే నిధుల ద్వారా సర్వే జరుగుతుంటే ఇక్కడ ఎందుకు ఏఈఓల నెత్తిన రుద్దుతున్నారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు మేలు చేసేందుకు ఐదు వేల ఎకరాలకు ఒక ఏఈఓను నియమించాం. 1500 కొత్త ఏఈఓల పోస్టులను సృష్టించి 2,601 రైతు వేదికలను ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. తెలంగాణలో వ్యవసాయ విస్తరణ, సాగు పెంపు, అధిక దిగుబడి సాధించి దేశానికి అన్నపూర్ణగా తీర్చిదిద్దడంలో ఏఈఓల పాత్ర ఎనలేనిదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కొత్త వారిని నియమించి సర్వే చేపట్టాలన్నారు. ఏఈఓల విజ్ఞప్తి మేరకు డిజిటల్ క్రాప్ సర్వేకు అవసరమైన సహాయకులను నియమించడం, ఏజెన్సీలకు పనిని అప్పగించాలని డిమాండ్ చేశారు. ఏఈఓలలో అత్యధికులు మహిళలు ఉన్నారు. క్రాప్ సర్వే పేరుతో వారిని నిర్మానుష్య వ్యవసాయ కమతాలకు ఎలాంటి రక్షణ లేకుండా ఎలా పంపిస్తారని? వారి భద్రతకు బాధ్యత ఎవరిదని ప్రశ్నించారు. వారు ఇప్పటికే 49 రకాల విధులు నిర్వహిస్తున్నారు. కొత్తగా వారి మీద బరువు ఎందుకు పెడుతున్నారు.. ఔట్ సోర్సింగ్ మీద పనిచేస్తున్న వారిని ఉద్యోగం నుంచి తొలగిస్తామని బెదిరించడం ఎంత వరకు సమంజసం.. ప్రజా పాలన అంటే బెదిరింపులేనా అని మండిపడ్డారు. రాష్ట్రంలో నిర్బంధ పాలన కొనసాగుతుందని మండిపడ్డారు.

## రాష్ట్రంలో రాబోయే రెండు రోజులు మోస్తరు వర్షాలు

మొదటి పేజీ తరువాయి



అవకాశాలున్నాయని పేర్కొంది. తూర్పు మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం గంటకు ఆరు కిలోమీటర్ల వేగంతో పశ్చిమ వాయువ్య దిశగా కదులుతుందని, పారాదీప్‌కు 700 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైందని తెలిపింది. పశ్చిమ వాయువ్య దిశగా కదిలి తూర్పు మధ్య బంగాళాఖాతంలో బుధవారం నాటికి తుఫానుగా మారే అవకాశం ఉందని చెప్పింది. ఆ తర్వాత వాయువ్య దిశగా కదులుతూ 24వ తేదీ వరకు తీవ్ర తుఫానుగా మారుతుందని హెచ్చరించింది. అదే రోజు రాత్రి, 25న ఉదయం ఒత్తర ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీర ప్రాంతమైన పూరీ, సాగర్ ద్వీపం మధ్య తుఫాను తీరం దాటే అవకాశం ఉందని తెలిపింది. తుఫాను తీరం దాటే సమయంలో బలమైన ఈదురుగాలులు వస్తాయని, గంటకు 100 నుంచి 120 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తాయని పేర్కొంది. అలాగే, ఉపరితల ద్రోణి వాయుగుండం నుంచి దక్షిణ తమిళనాడు తీరం వరకు సగటు సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని చెప్పింది. ఈ క్రమంలో మంగళవారం రాష్ట్రంలో కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వివరించింది.

## డిమాండ్ల సాధనకు కార్యాచరణ ప్రకటించిన ఉద్యోగుల జేఏసీ

మొదటి పేజీ తరువాయి



కొత్త పీఆర్సీ సిఫార్సులు అమలు చేయాలని, ఉద్యోగుల పెండింగ్ డీఏలు, బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వాటి సాధనకు ఏమేం చేయాలో కార్యచరణ వెల్లడించారు. ఈనెల 26న జరగనున్న కేబినెట్ మీటింగ్ లో ఉద్యోగుల డిమాండ్స్ పై ఎలాంటి నిర్ణయం తీసుకోకపోతే 28న సీఎం రేవంత్ రెడ్డికి, సీఎస్ శాంతి కుమారికి తమ కార్యాచరణ లేఖలు ఇవ్వనున్నట్లు తెలిపారు. అనంతరం నవంబర్ 2న జిల్లాల కలెక్టర్లకు, సంబంధిత ప్రజా ప్రతినిధులకు లేఖలు ఇస్తామని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులను పట్టించుకోలేదని, కొత్త పీఆర్సీ అమలు చేయాలని ఎన్నిసార్లు విన్నవించినా పెడచెవిన పెట్టిందని తెలిపింది. తాము కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకం కాదని, అయితే ఎప్పటినుంచో పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరుతున్నామని ఏలూరి శ్రీనివాస్ రావు తెలిపారు. కేబినెట్ మీటింగ్ లో సీఎం నిర్ణయం తీసుకోవాలని, లేదంటే రాష్ట్రవ్యాప్త సమ్మెకు పిలుపునిస్తామని తెలియ జేశారు.

## కేంద్ర ప్రభుత్వ సంస్థకు ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతలు


మొదటి పేజీ తరువాయి

పర్యవేక్షించిన ప్రైవేటు కంపెనీ క్వాంటెలాను ప్రభుత్వం పూర్తిగా పక్కన పెట్టింది. ఈ ఏడాది మొదటి త్రైమాసికంతోనే ఈ సంస్థ నిర్వహణ గడువు ముగిసినప్పటికీ తాత్కాలిక నిర్వహణ బాధ్యతలను పొడిగిస్తూ వచ్చింది రెవెన్యూ శాఖ. రేవంత్ రెడ్డి సీఎం కాగానే ఐటీ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్, రెవెన్యూ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్, టీజీటీఎస్ ఎండీతో పాటు పలువురు ఐఏఎస్‌లతో కూడిన ఒక కమిటీ ఏర్పాటు చేశారు. ధరణి నిర్వహణను ఎన్ఐసీ, టీజీటీఎస్, సీజీసీ సంస్థలకు అప్పగించే విషయమై అధ్యయనం చేసిన ఈ కమిటీ ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. పోర్టల్ నిర్వహణను తక్కువ వ్యయంతోనే చేపట్టడానికి ఎన్ఐసీ ముందుకు రావడంతో చివరికి దాని వైపే మొగ్గు చూపినట్లు సమాచారం. మూడేళ్లు ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతలను ఎన్ఐసీ చూడనుంది. కాగా ధరణి నిర్వహణ బాధ్యతల్లో కొంత కాలంగా మేధోమథనం చేసిన కాంగ్రెస్ సర్కార్ ఎట్టకేలకు ఈ బాధ్యతలను ఎన్ఐసీకే ఇవ్వాలని నిర్ణయించింది. ధరణి పోర్టల్ వచ్చినప్పటి నుంచి తెలంగాణ రైతన్నలతో పాటు సొంత భూమి ఉన్న ప్రతి ఒక్కరూ అనేక ఇబ్బందులు పడ్డారని, వీటిపై తమకు ఎన్నో ఫిర్యాదులు వచ్చాయని, ఇప్పటికి కూడా ప్రజావాణిలో వస్తున్నఅనేక సమస్యలకు మూలం ధరణి పోర్టల్‌గా ఉందని ప్రభుత్వ వర్గాలు చెప్తున్నాయి. అందుకే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం ధరణి పోర్టల్‌ను గాడిన పెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. అందులో తొలి అడుగుగా నిర్వాహకులను మార్చినట్లు సమాచారం. అతి త్వరలోనే సమగ్ర భూ సర్వే చేపట్టయినా భూములను సరైన క్రమంలో వాటి అసలైన యజమానుల పేర్లతో రికార్డు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నట్లు సన్నిహిత వర్గాలు చెప్తున్నాయి.

## రాష్ట్రంలో 12 మంది ప్రధానోపాధ్యాయులు సస్పెండ్

తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 22 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో 12 మంది ప్రధానోపాధ్యాయులను సస్పెండ్ చేస్తూ రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. గత ఏడాది సెప్టెంబరులో ఉపాధ్యాయ బదిలీల సందర్భంగా స్పౌజ్ పాయింట్లను దుర్వినియోగం చేశారన్న ఆరోపణలపై ఈ నిర్ణయం తీసుకుంది. కాగా సస్పెండ్ చేసిన ప్రధాన ఉపాధ్యాయులల్లో మహబూబ్నగర్ జిల్లా నుంచి 10 మంది ఉండడం గమనార్హం. అలాగే వనపర్తి, జనగామ జిల్లాల్లో ఒక్కో హెచ్‌ఎంను సస్పెండ్ అయ్యారు. వీరిని సస్పెండ్ చేస్తూ హైదరాబాద్ ఆర్జేడీ విజయలక్ష్మి ఆదేశాలు ఇచ్చారు. ఏకకాలంలో 12 మంది ప్రధాన ఉపాధ్యాయులను సస్పెండ్ చేయడం చర్చనీయంశమైంది. విద్యాశాఖ తీసుకున్న ఈ నిర్ణయంపై పలు ఉద్యోగ సంఘాల నుంచి వ్యతిరేకత మొదలైంది. ఏడాది తర్వాత ఉపాధ్యాయులను సస్పెండ్ చేయడంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. విద్యాశాఖ రూల్స్ ప్రకారం.. ట్రాన్స్ఫర్స్ సందర్భంగా భర్త లేదా భార్య తన స్పౌజ్ పనిచేసే పాఠశాలలకు దగ్గరగా ఆప్షన్ ఇచ్చుకోవాలి. కాగా కొందరు ఈ స్పౌజ్ పాయింట్లను దుర్వినియోగం చేశారని విద్యాశాఖ నిర్ణయానికి ఫిర్యాదు రావడంతో వారిని సస్పెండ్ చేసింది. మహబూబ్నగర్లో ఒకరు తన స్పౌజ్ పనిచేసే పాఠశాలకు మొదటి ఆప్షన్ ఇచ్చుకోకుండా నాలుగో ఆప్షన్ ఇచ్చుకున్నారు. అయితే.. నాలుగో ఆప్షన్ ఇచ్చుకున్న సరే అతనికి తన స్పౌజ్ పనిచేసే బడికే బదిలీ అయింది. అయినా తొలి ఆప్షన్ ఇచ్చుకోకుండా నాలుగో ఐచ్ఛికం ఎందుకు ఇచ్చుకున్నారని విద్యాశాఖ ఆయనను సస్పెండ్ చేయడం చర్చకు దారి తీసింది. సస్పెన్షన్లపై పునఃసమీక్షించి వాటిని ఎత్తివేయాలని గెజిటెడ్ హెచ్‌ఎంల సంఘం ప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరారు. కాగా దీనిపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది వేచి చూడాలి.

## రూ. 49 కోట్ల అంచనాతో అసెంబ్లీకి మరమ్మతులు



హైదరాబాద్, అక్టోబర్ 22 (తీన్మార్ న్యూస్): తెలంగాణ అసెంబ్లీని అఘాఖాన్ ట్రస్ట్ రూ. 49 కోట్ల అంచనాతో అదే నిర్మాణ కౌశలంతో అద్భుతంగా పునరుద్ధరిస్తున్నమని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. 3 నెలల్లో శాసన సభలో చేపట్టిన పనులు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారని ఆయన తెలిపారు. మంగళవారం అసెంబ్లీలో శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి మీడియాతో మాట్లాడారు. పార్లమెంట్ సెంట్రల్ హాల్ తరహాలో అసెంబ్లీ, కౌన్సిల్ ఒకే దగ్గర ఏర్పాటు చేస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఇప్పుడు అసెంబ్లీ నుంచి కౌన్సిల్‌కు వెళ్లాలంటే వాహనంలో సీఎం, మంత్రులు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. ఒకే దగ్గర ఉంటే సమయం ఆదా అవుతుందని తెలిపారు. భవనానికి కావల్సిన ఎలక్ట్రిఫికేషన్ వ్యవస్థ మరియు ప్లంబింగ్ పనులపై టెండర్లు పిలవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమావేశంలో పాల్గొన్న ఆర్ అండ్ బీ స్పెషల్ సెక్రటరీ దాసరి హరిచందనకు ఆదేశాలు జారీ చేశారు. అంతేకాదు, ఆగాఖాన్ ట్రస్ట్ కు సంబంధించిన పెండింగ్ లో ఉన్న రూ. 2 కోట్ల రూపాయల నిధులను సమావేశం నుంచే డిప్యూటీ సీఎంతో మాట్లాడి అప్పటికప్పుడే విడుదల చేయించారు. అంతేకాదు, పార్కింగ్, సెక్యూరిటీ సిబ్బందికి ప్రత్యేక గదులను నిర్మించాల్సిన అవసరం ఉందని మంత్రి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తెలంగాణ అభివృద్ధికి కేంద్రం నుంచి ఎన్ని నిధులు తెచ్చారారా అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశ్నించారు.

## చిన్న జిల్లాను చింత లేని జిల్లాగా తీర్చిదిద్దాలి



ములుగు జిల్లా, అక్టోబర్ 22 (తీన్మార్ న్యూస్): జిల్లాలో పనిచేస్తున్న అన్ని శాఖల అధికారులు ఒకే కుటుంబంలా కలిసి పని చేస్తూ ములుగు చిన్న జిల్లాను చింత లేని జిల్లాగా తీర్చిదిద్దాలని, జాప్యానికి తావులేకుండా అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు మంజూరు చేయాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అధికారులను సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర, ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా, డీఎఫ్ఎ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్లు మహేందర్జి. సంపత్ రావు లతో కలిసి మంత్రి ములుగు జిల్లా అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో వివిధ శాఖల అధికారులు చేపట్టిన అభివృద్ధి పనులపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో చేపట్టనున్న అభివృద్ధి పనులపై ఆయా గ్రామాల ప్రజలతో చర్చించిన అనంతరం అంచనాలను తయారుచేసి నివేదికలు, సమర్పించాలని అన్నారు. అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు: వారి పతనాన్ని మెరుగుపరుచుకోవాలని, ప్రజలకు ఉపయోగపడే పనులను చేయాలని సూచించారు. ప్రభుత్వం నుంచి విడుదలవుతున్న నిధులను ప్రజలకు ఉపయోగపడే పనులను చేస్తూ సద్వినియోగం చేసుకోవాలని, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడే ప్రజల సమస్యలు తెలుసుకుంటారని పేర్కొన్నారు.

## రూ. 10 కాయిన్ తీసుకోవడాన్ని నిరాకరిస్తే నేరం

మొదటి పేజీ తరువాయి

తీసుకోవడాన్ని నిరాకరిస్తే నేరంగా పరిగణించాలని ఇప్పటికే ఆర్బీఐ ప్రకటన చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే తాజాగా రూ. 10 నాణేలపై ఇండియన్ బ్యాంక్ అవగాహణ కార్యక్రమం చేపట్టింది. ఈ కాయిన్స్ చట్టబద్ధమైనవని, వీటిని రోజువారీ లావాదేవీలకు ఉపయోగించవచ్చని ఇండియన్ బ్యాంక్ జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. వీటి చలామణిని వ్యాపార లావాదేవీలకు ఉపయోగించాలని, ఆర్బీఐ ఉత్తర్వుల మేరకు విస్తృత అవగాహన కల్పించేందుకు ఇండియన్ బ్యాంక్ చర్యలు చేపడుతోందని చెప్పుకొచ్చారు. ఇందులో భాగంగానే ఇటీవల హైదరాబాద్ హిమాయత్ నగర్ బ్రాంచ్ వద్ద 10 రూపాయల నాణేలు చలామణిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తమ ఖాతాదారులకు 10 రూపాయల నాణేలు వినియోగించాలని సూచిస్తున్నామని తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో ఈ నాణేలు చెల్లబాటు అవుతున్నాయని తెలిపారు. కాగా ఈ సందర్భంగా పలువురు ఖాతాదారులు ఈ నాణేలను జీఎం చేతుల మీదుగా అందుకున్నారు. దీంతో రూ. 10 నాణేంపై జరుగుతోన్న అపోహలకు చెక్ పెట్టినట్లు అయ్యింది. ఇదిలా ఉంటే ఇప్పటికీ చాలా మంది రూ. 10 నాణేలను తీసుకోవడానికి వెనుకడుగు వేస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో వీటిపై సరైన అవగాహన ఉండడం లేదు. దీంతో ఈ కాయిన్స్ చెల్లవన్న అనుమానంతో తీసుకోవడం లేదు. ఈ కారణంగా ఈ నాణేల రొటేషన్ మార్కెట్లో భారీగా తగ్గిపోయింది. అదే విధంగా మార్కెట్లో రూ. 10 నోట్ల కొరత కూడా ఏర్పడినట్లు తెలుస్తోంది. నోట్ల కొరత స్పష్టంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలోనే కాయిన్స్ పై అవగాహన పెంచుతున్నట్లు స్పష్టమవుతోంది.

## ప్రైవేట్ ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంపుకు నిర్ణయం

హైదరాబాద్, అక్టోబర్ 22 (తీన్మార్ న్యూస్): ప్రైవేట్ ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంచాలని వైద్యశాఖ భావిస్తున్నది. కొత్తగా ఏర్పాటయ్యే హాస్పిటళ్లకు ఈ టరిఫ్‌లను వర్తింపజేయనున్నది. ప్రస్తుతం క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ ప్రకారం రిజిస్ట్రేషన్ చార్జీలు తక్కువగా ఉన్నాయని భావించిన వైద్యశాఖ, పడకలు వారీగా ఫీజులు నిర్ణయించాలని ఆలోచిస్తున్నది. ప్రస్తుత నిబంధనల ప్రకారం 200 పడకలు, ఆ పై ఉన్న పెద్దాస్పత్రికి రూ.16 వేలు మాత్రమే రిజిస్ట్రేషన్ చార్జీ ఉన్నది. దీన్ని పెంచాలని వైద్య శాఖ ఉన్నతాధికారులు కసరత్తు చేస్తున్నారు. త్వరలోనే అధికారిక ఉత్తర్వులు వెలువడనున్నాయి.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# అధ్యక్షుని కోసం శ్వేతసౌధం నిరీక్షణ

అమెరికా అధ్యక్ష పదవికి వచ్చే నెల 5వ తేదీన ఎన్నికలు జరగబోతున్నాయి. ప్రతీ లీప్ సంవత్సరానికి ఒకసారి అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు జరుగుతాయి. ఈసారి అమెరికా అధ్యక్ష ఎన్నికలు ఒక ప్రత్యేకమైన రాజకీయ వాతావరణంలో జరుగుతున్నాయి. గెలుపొందిన అభ్యర్థి 2025 జనవరి 20వ తేదీన అగ్రరాజ్యాధిపత్యం చేపట్టి శ్వేతసౌధంలోకి అడుగుపెడతారు. ఈ ఎన్నికల్లో డెమొక్రాటిక్ పార్టీ అభ్యర్థిగా ప్రస్తుత అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా అమెరికా మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌ల మధ్య హెూరాహెూరీగా పోటీ జరగబోతున్నది.

34 కోట్ల జనాభా కలిగి, 50 రాష్ట్రాల సమాహారంగా భాసిల్లే అమెరికా ప్రపంచంలో అత్యధిక జనాభా గల మూడవ దేశం. ఆర్థిక, ఆయుధ సంపత్తిలో అగ్రదేశాల్లో అగ్రస్థానం కలిగి, ప్రపంచాన్ని శాసిస్తున్న అమెరికాను పాలించడం కత్తిమీద సాము లాంటి వ్యవహారం. అందరూ అనుకున్నట్టుగా అమెరికా శ్వేతసౌధం పూలపాన్పు కాదు. అమెరికా అధ్యక్షుడంటే ప్రపంచ ప్రజల దృష్టిలో అధినాయకుడే కావచ్చు. బాధ్యతల విషయంలో కూడా అమెరికా అధ్యక్షుని భుజస్కంధాలపై మోయలేని భారం ఉంటుదన్న విషయం మరువరాదు. పెద్దన్నగా మనుగడ సాగించాలంటే ప్రపంచంలో జరిగే పరిణామాలను ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా పరిశీలిస్తూ, వేగంగా స్పందించడం, తదనుగుణంగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుని అప్రమత్తం కావడం, మాటల్లో కాకుండా చేతల్లో శౌర్యం ప్రదర్శించడం వంటి లక్షణాలు నిండుగా ఉండాలి.

ప్రపంచ దేశాలన్నీ కేవలం తమ ప్రయోజనాల కోసమే పాటుపడుతూ, తమ దేశ సార్వభౌమత్వాన్ని పరిరక్షించుకుంటూ ఇతర దేశాలతో ద్వైపాక్షిక, వాణిజ్య సంబంధాలను కలిగి ఉండడం వర్తమాన ప్రపంచంలో జరుగుతున్న తతంగం. గతంలో మాదిరిగా ఏదో ఒక దేశంతో అంటకాగే పరిస్థితులు ప్రస్తుతం లేవు. కరవమంటే కప్పకు కోపం, విడవమంటే పాముకు కోపం అన్న చందంగా ప్రపంచ రాజకీయాలు మారిపోయిన నేపథ్యంలో పలు దేశాలు ఏ దేశానికీ పూర్తి స్థాయిలో మిత్రదేశాలుగా ఉండలేక, తటస్థ వైఖరి అనుసరిస్తున్నాయి. అయితే అగ్రరాజ్యాల ధోరణి ఇందుకు భిన్నం. అందునా అమెరికా వంటి అగ్రరాజ్యం ప్రపంచానికి తన ప్రత్యేకత ప్రదర్శించాలి. అగ్రదేశమన్న అహాన్ని, ఆధిపత్యాన్ని విడిచిపెట్టకుండా ప్రపంచాన్ని శాసించగలిగే స్థాయిలో ఉండాలనే తాపత్రయమే అమెరికా పాలకుల నరనరాన జీర్ణించుకుపోయింది. ఆధిపత్య భావజాలమే అమెరికా అస్తిత్వానికి ఇంధనంగా మారింది. ఇందుకోసమే ప్రపంచంలో ఏ చిన్న సంఘటన జరిగినా అమెరికా జోక్యం చేసుకుంటూ తన ఆధిపత్యానికి ఎదురుతిరిగిన దేశాల ఆర్థిక మూలాలను దెబ్బతీస్తూ ప్రపంచంలో తనకు తిరుగులేదని భావిస్తున్నది. ఈ నేపథ్యంలో జరగబోతున్న అమెరికా అధ్యక్ష ఎన్నికలు విశేష ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఎలక్టోరల్ కాలేజ్ ద్వారా అమెరికా అధ్యక్షుని ఎంపిక జరుగుతుంది. ఎప్పుడూ ఒక వ్యక్తే దేశాన్ని పాలించకూడదన్న ప్రజాస్వామ్య స్ఫూర్తితో 70 సంవత్సరాల క్రితమే అమెరికా రాజ్యాంగ సవరణలో చేసిన మార్పుల వలన అమెరికా అధ్యక్ష పదవిని కేవలం రెండు పర్యాయాలకు మాత్రమే కుదించారు. 4 సంవత్సరాల కాలపరిమితితో కూడిన అమెరికా అధ్యక్ష పదవికి జరిగే ఎన్నిక ప్రతి లీప్ సంవత్సరం నవంబర్‌లో జరుగుతాయి. ఆ మరుసటి సంవత్సరం జనవరిలో అధ్యక్షుని ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుంది. అమెరికా అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న కమలా హ్యారిస్, డోనాల్డ్ ట్రంప్‌ల గుణగుణాలు ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే అవకాశముంది. రెండు పర్యాయాలు అమెరికా ఉపాధ్యక్షుడిగా పనిచేసి, ప్రస్తుత అమెరికా అధ్యక్షుడిగా పాలన సాగిస్తున్న 82 సంవత్సరాల జో బైడెన్ రాజకీయాల్లో కురువృద్ధుడు. నవంబర్‌లో జరిగే ఎన్నికల కోసం డెమొక్రాటిక్ అభ్యర్థిగా రంగంలోకి దిగి, మరో పర్యాయం అమెరికా శ్వేతసౌధాన్ని శాసించాలనుకున్న జో బైడెన్ వయసు పైబడి, మాటతడపడుతూ, అనారోగ్యంతో బాధపడుతున్న కారణంగా అమెరికా అధ్యక్ష పదవి రేసు నుండి తప్పుకోవడంతో ప్రస్తుత అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ డెమొక్రాటిక్ అభ్యర్థిగా అధ్యక్ష ఎన్నికల్లో నిలబడి మాజీ అధ్యక్షుడు రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డోనాల్డ్ ట్రంప్‌తో పోటీ పడుతున్నారు. 34 కోట్ల జనాభాతో 50 రాష్ట్రాలతో ప్రజాస్వామ్య దేశంగా పేరొందిన అమెరికాలో అధ్యక్ష పదవి అందుకోవడం ఆషామాషీ కాదు. 2016 ఎన్నికల్లో అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికై, 2020 ఎన్నికల్లో పరాజితుడైన డోనాల్డ్ ట్రంప్ 78 సంవత్సరాల వృద్ధాప్యంలో 59 సంవత్సరాల మహిళ కమలా హ్యారిస్‌తో పోటీ పడుతున్నారు. కమలా హ్యారిస్ భారతీయ మూలాలున్న సౌత్ ఏషియన్ మహిళ కావడం వలన అమెరికాలో స్థిరపడ్డ భారతీయుల ఓట్లు ఆమెకే దక్కే అవకాశముందని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. గత ఎన్నికల్లో అమెరికా మొదటి మహిళా ఉపాధ్యక్షురాలిగా ఎన్నికైన కమలా హ్యారిస్ ఈసారి జరిగే ఎన్నికల్లో గెలిస్తే మొదటి అమెరికా మహిళా అధ్యక్షురాలిగా అరుదైన రికార్డును స్వంతం చేసుకునే అవకాశముంది. జాతి వివక్షకు వ్యతిరేకంగా పని చేయడం, మహిళల స్వేచ్ఛ కోసం, వారి హక్కుల కోసం పోరాటం చేయడం, గన్ కల్చర్‌కు వ్యతిరేకంగా పోరాడడం, ప్రజలకు స్వచ్ఛమైన నీరు, గాలి కోసం ఉద్యమించడం, మిలియన్ల సంఖ్యలో మహిళల జీవితాలను ప్రభావితం చేసి, వారికి ఉద్యోగావకాశాలు కల్పించడం వంటి అంశాలు కమలా హ్యారిస్ విజయానికి దోహదం చేయవచ్చు. జాత్యహంకార భావాలు అధికంగా ఉన్న దేశంలో, శ్వేత జాతీయులు ఆమెను సమర్థిస్తారా? ఇప్పటివరకు ఏ ఒక్క మహిళకు అమెరికా అధ్యక్ష పదవి దక్కలేదు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక నల్లజాతి స్త్రీని అమెరికా ప్రజలు గౌరవించి, అధ్యక్ష పీఠం అప్పగిస్తారా? అనే సంశయం కూడా పలువురిలో వ్యక్తమవుతున్నది. అయితే ఆమెకు ప్రత్యర్థి జగమెరిగిన జగమొండి డోనాల్డ్ ట్రంప్ కావడం కమలా హ్యారిస్ కు కలిసి వచ్చే అంశం కావచ్చు. వలసవాదులకు, నల్లజాతి వ్యతిరేకిగా ముద్రపడ్డ ట్రంప్ గత పాలనా కాలంలో ప్రదర్శించిన వైఖరిని ప్రజలు మరచిపోలేదు. మెక్సికో గోడ విషయంలోను, విదేశీయులకు వీసాల మంజూరు విషయంలోను ట్రంప్ చర్యలు అతని విజయావకాశాలను తగ్గించే అవకాశముంది.

# శ్రీధర్ రెడ్డి మృతి వైపు కొల్లాపూర్ రాజకీయాలు

## మళ్లీ తెరపైకి శ్రీధర్ రెడ్డి హత్య బాగోతం!! రంగంలోకి టీఆర్ఎస్, బిజెపి

వనపర్తి జిల్లా, అక్టోబర్ 22 (తీన్మార్ న్యూస్): కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని చిన్నంబావి మండలం లక్ష్మీపల్లి గ్రామంలో ఈ సంవత్సరం మే నెలలో తన ఇంటి ముందు నిద్రిస్తున్న టిఆర్ఎస్ పార్టీ మండల స్థాయి నాయకులు కొల్లాపూర్ అసెంబ్లీలో టిఆర్ఎస్ పార్టీలో కీలకంగా పనిచేసిన శ్రీధర్ రెడ్డి హత్య జరిగి నేటికీ ఆరు నెలల సమయం గడిచిన నేరస్థులను అరెస్టు చేయడంలో పోలీస్ శాఖ నిద్రావస్థలో పనిచేస్తుందని ఇప్పటివరకు శ్రీధర్ రెడ్డి హత్యకు సంబంధించిన నేరస్తులను ఎందుకు అరెస్టు చేయలేదని టిఆర్ఎస్ పార్టీ కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి శ్రీధర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి హత్యకు సంబంధించిన విషయంలో పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు, ఇది ఇలా ఉన్నప్పటికీ ఇదే హత్యకేసు విషయంలో కొల్లాపూర్ బిజెపి నాయకుడు అసెంబ్లీ ఇంచార్జ్ ఎల్లెని సుధాకర్ రావు ఎందుకు నేరస్థులను అరెస్ట్ చేయలేదని ఆరోపిస్తూ ఈ విషయంపై బిజెపి కొల్లాపూర్ ఇన్చార్జి ఏ, సుధాకర్ రావు, అనుచర వర్గంతో చిన్నంబాయి పోలీస్ స్టేషన్ ముందర బైఠాయించి శ్రీధర్ రెడ్డి హత్యకు గల కారణాలు నేరస్థుల వివరాలు తెలపాలని నిందితులను ఎందుకు అరెస్ట్ చేయలేదని పూర్తి సమాచారం ఇచ్చేవరకు ఇక్కడి నుంచి కదిలే ప్రసక్తే లేదని భీష్మించుకొని పోలీస్ స్టేషన్ ముందుకు కూర్చుని నిరసన చేపట్టారు, పోలీసులను ప్రశ్నిస్తూ ఈ విషయం పైన చర్చించారు, కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో చిన్నంబావి, వీపనగండ్ల, పెంట్లవెల్లి మండలాలలో శ్రీధర్ రెడ్డికి రాజకీయంగా ఎంతో పట్టు ఉందని ఆయన వల్ల ఎన్నికల్లో ఓటమి భయం తోని హత్య చేసినట్లు ఆయా గ్రామాలలో విశ్వసనీయవర్గా తెలిసింది, శ్రీధర్ రెడ్డి హత్య పైన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా సిట్ దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసి శ్రీధర్ రెడ్డి హంతకులను కఠినంగా శిక్షిస్తామని ప్రసంగాలు చేయడం తప్ప ఇప్పటివరకు పోలీసులు నియమించిన సిట్ దర్యాప్తు బృందం హత్య కేసులో ఇలాంటి పురోగతి సాధించలేదని విమర్శలు కూడా ఉన్నాయి, ఈ సిట్ దర్యాప్తు బృందాన్నిగత జోగులాంబ గద్వాల జిల్లా మల్టీ జోన్ టు డిఐజి ఆధ్వర్యంలో వనపర్తి ఎస్పీ రావుల గిరిధర్ నేతృత్వంలో ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్ వనపర్తి సిసిఎస్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న కృష్ణ కిషోర్, రవిపాల్ తోపాటు మరి కొంతమందిని దర్యాప్తు బృందంగా నియమించి మూడు నెలల సమయం గడిచిన ఇప్పటివరకు హత్య కేసు అంతకులకు అనవుగా కొనసాగుతుందని విమర్శలు వస్తున్నాయి, శ్రీధర్ రెడ్డి హత్య పైన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రితో సహా ఆరోపణలు ఎదుర్కొంటున్న రాష్ట్ర ఎక్సైజ్ మరియు పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నోరు మెదపడం లేదని ఎందుకు శ్రీధర్ రెడ్డి హత్య నిందితులను వదిలి పెడుతున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు, ఇప్పటివరకు కొనసాగిన దర్యాప్తులో ఎంతోమందిని పోలీసులు రహస్యంగా బయట పెట్టకుండా అరెస్టు చేసి విచారణ చేసి వదిలిపెడుతున్నట్లు ప్రజలు అంటున్నారు, ఇన్వెస్టిగేషన్ పేరుతోన కాలయాపన చేస్తున్నారని గత కొన్ని రోజుల క్రితం శ్రీధర్ రెడ్డి హత్య కేసులో ప్రధాన నిందితులు 6 మందిని పోలీసులు అరెస్టు చేసి ఆ తర్వాత రాష్ట్రంలోని మంత్రివర్గంలోని కొంతమంది మంత్రులు పోలీసులపై ఒత్తిడి తెచ్చి అరెస్టు చేసిన నిందితులను వదిలిపెట్టాలని చెప్పినట్లు తెలుస్తుంది, శ్రీధర్ రెడ్డి హత్య కేసులో అసలైన నిందితులు బయటికి వస్తే అసలు విషయం బయట పడుతుందని భావించిన అధికార పార్టీ చెందిన రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు చెందిన మంత్రులు ప్రభుత్వం అండదండలతో పోలీసు ఉన్నదా అధికారులకు చెప్పి నిందితులను సురక్షితంగా బయటికి తీసుకుపోయినట్లు ప్రజల నుంచి ఆరోపణలు వస్తున్నాయి, అందుకే ఈ విషయం పైన టిఆర్ఎస్ పార్టీ మళ్లీ శ్రీధర్ రెడ్డి హత్యను వెలుగులోకి తీసుకురావడానికి ఉద్యమాలకు సిద్ధమవుతున్నట్టు తెలుస్తుంది, కొన్ని సంవత్సరాల నుంచి రాష్ట్రంలోనే కొల్లాపూర్ రాజకీయాలు ఒక మలుపు రాయిగా మిగిలిపోయాయి, కొల్లాపూర్ నియోజక వర్గంలో గతంలో కాంగ్రెస్ పార్టీ నుంచి ఆ తర్వాత ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఆ తర్వాత టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఐదు సార్లు కొల్లాపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా మంత్రిగా పనిచేసిన జూపల్లి కృష్ణారావు, 2019 ఎన్నికల లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి తన సమీప కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి పైన ఓటమి చెందారు, బీరం హర్షవర్ధన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసి జూపల్లి కృష్ణారావు పై విజయం సాధించి మా తర్వాత టిఆర్ఎస్ పార్టీలో తీర్థం తీసుకున్నారు, అప్పటినుంచి బీరం టిఆర్ఎస్ ప్రభుత్వంలో తిరుగులేని శక్తిగా రాష్ట్రంలోని ఒక వెలుగు వెలిగి దీపం లాగా మారిపోయారు, కొన్ని సంఘటనల లో మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు తో పేరు ప్రతిష్టలు పొందారు, కానీ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీరం హర్షవర్ధన్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ నుంచి టికెట్ పొంది పోటీ చేశారు, ఈ ఎన్నికల్లో జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసి ఘనవిజయం సాధించారు, అప్పటినుంచి కొల్లాపూర్ రాజకీయాలు జూపల్లి వర్సెస్ బీరం మధ్యన పచ్చగడ్డి వేస్తే బగ్గుమని విధంగా కొనసాగుతున్నాయి, రాజకీయాలు ఒక జూదం లాగా తయారయ్యాయి, ఒకనాడు వెలుగు వెలిగిన జూపల్లి కృష్ణారావు ఓటమిచ్చింది టిఆర్ఎస్ ప్రభుత్వంలో అనేక అవమానాలకు కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి తో అనేక ఒడిదుడుకులు ఎదుర్కొన్నారు, మళ్లీ కాంగ్రెస్ లో చేరి టికెట్ పొందికెళ్ళి పొందిన జూపల్లి కొల్లాపూర్ లో తన ప్రతాపాన్ని చూపిస్తున్నట్టు కనిపిస్తుంది, కొల్లాపూర్ రాజకీయాలు ఏ విధంగా ఉన్నా హత్యా రాజకీయాలను ఏ పార్టీ కూడా ప్రోత్సహించడం సరైంది కాదని నియోజకవర్గంలో ప్రజలు అంటున్నారు, అంతేకాక ఇటీవల రాష్ట్రంలో రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకుండా రైతు భరోసా పథకం నిధులు ఇవ్వలేమని రాష్ట్ర మంత్రి చెప్పడం తెలంగాణలో టిఆర్ఎస్ పార్టీకి బిజెపి పార్టీకి ప్లస్ పాయింట్ గా మారింది, ఇదే భావించి టిఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీ తెలంగాణలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పెద్ద మొత్తంలో పుంజుకొని రాబోయే రోజుల్లో ఏదో ఒక పార్టీ అధికారంలోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి, కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దలు ఇప్పటికి కూడా ప్రజల తీర్పు ఎప్పుడూ ఏమి జరుగుతుందో గమనించకపోవడం గమనర్వం, మొత్తం మీద శ్రీధర్ రెడ్డి హత్య మళ్లీ తెరపై రావడం కొల్లాపూర్ తో పాటు రాష్ట్ర రాజకీయాల్లో రైతు సమస్యలతో పాటు ఇతర సమస్యలతో పాటు హత్య కేసు కూడా కాంగ్రెస్ పార్టీకి పెద్ద ముప్పును తెచ్చి పెట్టే ప్రమాదం నెలకొన్నట్లు కొంతమంది విశ్లేషకులు నియోజకవర్గం అంటున్నారు, వెంటనే పోలీసులు అధికార పార్టీకి చెక్కభజన చేయ కుండా నిజాయితీగా శాంతి భద్రతల విషయంలో ఎవ్వరికి రాజీ పడ కుండా పనిచేసే మూడు సింహాల విలువను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు, ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి పోలీసు వ్యవస్థ భజన పాట పాడుతున్నారని లేకపోతే బదిలీలు చేయడం సస్పెండ్ చేయడం వంటి బెదిరింపులకు అధికారంలో ఉన్న పార్టీలు పోలీసు వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నాయని నిజాయితీగా పనిచేస్తున్న పోలీసు అధికారులను బదిలీ చేయడంలో అధికార పార్టీకి ఎప్పటికైనా ప్రజా క్షేత్రంలో ప్రజల తీర్పుతో చెంప దెబ్బ తప్పదని పలువు అంటున్నారు.



# పత్తి కొనుగోలు కేంద్రాలకు తెచ్చేటప్పుడు ఆరబెట్టి తేవాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు జిల్లా, అక్టోబర్ 22 (తీన్మార్ న్యూస్): రెట్కుతులు పండించిన పత్తిని కొనుగోలు కేంద్రాలకు తెచ్చేటప్పుడు ఆరబెట్టి తేవాలనీ జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరం 2024 - 25 సంవత్సరానికి మార్కెట్ సీజన్ ఖరీఫ్ పత్తి మార్కెటింగ్ సీజన్ నందు సిసిఐ వారిచే ప్రతి కొనుగోలు చేయించుట గురించి జిల్లా స్థాయి సమావేశం జిల్లా కలెక్టర్ దివాకర్ టి .ఎస్. అధ్యక్షతన ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెట్కుతులు పండించిన పత్తిని 8 శాతం తేమ మించకుండా నాణ్యతా ప్రమాణాలు పాటించి కొనుగోలు కేంద్రాల కు తీసుకు రావాలని, ఇంటివద్ద నుండి తెచ్చేటప్పుడు పత్తిని ఆరబెట్టి తేవాలని సూచించారు. ఇట్టి సమావేశం నందు రైతు సోదరులు ప్రభుత్వము ప్రకటించిన మద్దతు ధర 7521 కి వారి పత్తిని సి సి ఐ సెంటర్లలో అమ్ముకొనని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందగలరని కోరినారు. పత్తి విక్రయాల సమాచారం తెలుసుకు నేందుకు వీలుగా ఈ సీజన్లో మార్కెట్ అధి కారులు సాంకేతికతను అందుబాటులోకి తీసుకొచ్చారు. గతంతో పత్తిని ఎక్కడ, ఎంత మొత్తం విక్రయించాలి, డబ్బులు ఎప్పుడు బ్యాంకులో జమ చేస్తారనే సమాచారం కోసం రైతులు ఇబ్బందులు పడేవారు. పత్తి క్రయవిక్రయాల్లో అక్రమా లను అరికట్టడంతో పాటు, రైతులు ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకునేందుకు వీలుగా వాట్సాప్ సేవలను అందుబాటు లోకి



తెచ్చారు. రైతులు వాట్సాప్ నెంబరును నమోదు చేసుకొని 'హాయి' అని సందేశం పంపడంతో పాటు తమ ఆధార్కార్డు నమోదు చేస్తే కావాల్సిన సమాచారం తెలుసుకునే అవకాశం ఉంది. పత్తి రైతులు 88972 81111 నెంబరును నమోదు చేసుకోండి. సిబ్బంది తేమ శాతం నిర్ధారణ పై క్షేత్ర స్థాయిలో పూర్తి అవగాహన చేసుకొని, కోనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి పొరపాట్లు దొర్లకుండా వచ్చే 150 రోజుల పాటు జాగ్రత్తలు తీసుకోవాలని, కొనుగోలు సేకరణ పూర్తి స్థాయిలో రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా విజయంతం చేయాలనీ ఆన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ అధికారి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్సిసి పున ప్రారంభించాలని ఎంఈఓకి వినతి



వనపర్తి నియోజకవర్గం, అక్టోబర్ 22 (తీన్మార్ న్యూస్): ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలో మండల విద్యాధికారి జయశంకర్ గారికి మండల యువ మోర్చా అధ్యక్షులు గోపి ముదిరాజ్ ఆధ్వర్యంలో, వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఎన్ సి సి పునః ప్రారంభించాలి అని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఆశన్న, శివశంకర్, వెంకట రమణ, రాం చందర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బాలికలు లక్ష్యాలను చేరుకోవాలి

## జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ జిల్లా, అక్టోబర్ 22 (తీన్మార్ న్యూస్): ప్రతీ అమ్మాయి బాగా చదువుకొని జీవితంలో ఉన్నతమైన స్థానంలో స్థిరపడాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. అక్టోబర్ 11న అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు దసరా సెలవు లు ఉ ండడంతో మంగళవారం కలెక్టరెట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా మహిళా, శిశు, వికలాంగుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ తో కలిసి కలెక్టర్ పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లోని మహిళల సంక్షేమం, బాలికల కోసం ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్టు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ లకు, పిల్లల కు సమయానికి పౌష్టికహారం, ప్రి ప్రైమరీ విద్య ను అందిస్తున్నమని, అలాగే వైద్య శాఖ ద్వారా జిల్లా లోని మహిళలకు, పిల్లల కు మెరుగైన వైద్యం అందిస్తూ మహిళ లు, పిల్లలు పూర్తి ఆరోగ్యవంతులుగా ఉండేలా వైద్య శాఖ సిబ్బంది కృషి చేస్తున్నారన్నారు. జిల్లాలో అనీమియా బాదితులు లేకుండా తగు చర్యలు చేపట్టామన్నారు. మహిళలు ఎదుర్కొనే సమస్య లకు సఖి సెంటర్ ద్వారా న్యాయపరమైన చేయూత ఇస్తున్నామని అలాగే మహిళా పోలీస్ ల ద్వారా మహిళల రక్షణ మీద స్పెషల్ ఫోకస్ పెడుతున్నామన్నారు. జిల్లాలోని విద్యార్థులలో 70 శాతం మంది బాలికలే ఉన్నారని ఏ పోటీల్లో చూసిన టాప్ 10 లో బాలికలదే పై చేయిగా ఉంటుందన్నారు. మన జిల్లాలో క్రీడా పోటీలు, కల్చరల్ పోటీలు ఇలా ఏ పోటీలు నిర్వహించిన బాలికలే ఎక్కువ మంది ముందుకు రావడం చాలా ఆనందంగా ఉందన్నారు.



ఈ పోటీతత్వం ఎప్పటికి ఇలాగే కొనసాగాలని ఇంటర్, డిగ్రీతో చదువును ఆపేయకుండా పోటీ పరీక్ష లలో కూడా బాలికలు తమ ప్రతిభ ను చూపెట్టి జీవితం లో మంచి ఉన్నత స్థానంలో సెటిల్ అవ్వాలన్నారు. అమ్మాయిలు భవిష్యత్ కోసం ఎన్నో సాధించాలని కలలు కంటూ ఉంటారని ఆ కలలు సాకరం అయ్యేందుకు వారి తల్లిదండ్రులు కూడా ప్రోత్సహించాలన్నారు చదువు తరువాత పెళ్లి చేసుకొని ఇంటికి పరిమితం కాకుండా మీలో ఉన్న ప్రతిభను బయట పెట్టి ఎవరి మీద ఆధారపడకుండా జీవితంలో మంచి స్టేజ్ లో స్థిర పడాలన్నారు. విద్యార్థులే కాకా జిల్లాలోని వివిధ శాఖల్లో కూడా మహిళా ఉద్యోగులు ఎక్కువగా ఉండడం గమనార్హం అన్నారు. అనంతరం బేటీ బచావో బేటీ పడావో పోస్టర్ ని కలెక్టర్, అదనపు కలెక్టర్ లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేజీవీబీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఫ్లోరెన్స్, drdo పీడీ వసంత, అంగన్వాడీ టీచర్ లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి : జిల్లా కలెక్టర్



జనగామ జిల్లా, అక్టోబర్ 22 (తీన్మార్ న్యూస్): దేవాదుల ప్రాజెక్ట్ భూసేకరణ ప్రక్రియ వేగవంతం కావాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. దేవాదుల ప్రాజెక్టు భూసేకరణ మీద రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో మంగళవారం కలెక్టరెట్ లోని మినీ కాన్ఫరెన్స్ హల్ లో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యుద్ధ ప్రాతిపదికన దేవాదుల భూసేకరణ ప్రక్రియ పూర్తి అవ్వాలన్నారు భూసేకరణ ప్రక్రియలో భాగంగా సంబంధిత వారికి నోటీసులని త్వరగా ఇవ్వాలని రెవెన్యూ అధికారులకు కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ అధికారులు, ఇరిగేషన్ సంబంధిత అధికారులు, సర్వేయర్లు కో ఆర్డినేట్ చేసుకొని జాయింట్ ఇన్స్పెక్షన్ చేసి భూ సేకరణ పనులు త్వరగా అయ్యేలా పని చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని,కలెక్టరెట్ %ూూ% మన్సురి, జనగాం ఆర్డీఓ కొమురయ్య, ఇరిగేషన్ %ంవ% సుధీర్, ఈ ఈ,డి. ఈ లు, ఏ. ఈ లు, రెవిన్యూ కి సంబందించి నర్మెట్ట, తరీగొప్పుల, రఘునాథ్ పల్లి, బచ్చన్నపేట, జనగాం, లింగాల ఘనపూర్, దేవరోప్పుల తహసీల్దార్ లు పాల్గొన్నారు

# సూర్య నాయక్ గ్రామంలో వారాంతపు సంత ఏర్పాటు

**- ప్రతి బుధవారం సాయంత్రం వేళలో సంత నిర్వహణ**

**- గ్రామ యూత్ అధ్యక్షులు తీన్మార్ జయ్**



శాయంపేట, అక్టోబర్ 22 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా శాయంపేట మండలం గంగిరేనిగూడెం, సూర్య నాయక్ తండ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రామ సంతకి చుట్టూ ఇరు వైపుల ప్రజలు గ్రాముల నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున హాజరైనారు. ఈ సందర్భంగా సూర్య నాయక్ తండ యూత్ అధ్యక్షులు తీన్మార్ జయ్ ఎంతో కృషితో తన సొంత గ్రామంలో గ్రామ సంత ఏర్పాటుకు చాలా కృషి పట్టుదలతో తేవడం జరిగింది ఆయన మాట్లాడుతూ చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు సంత అనగా గ్రామ అంగడి ఎంతగానో ఉపయోగపడుతుందని అలాగే ప్రతి బుధవారము సాయంకాలం నాలుగు గంటల నుండి 7 గంటల వరకు నడుస్తోంది కావున అంగడి వస్తువులు ఆమె వారు అమ్ముకోవచ్చు కొనుక్కునేవారు కొనుక్కోవచ్చు ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని వారు కోరినారు. ఈ కార్యక్రమంలో చుట్టూ ప్రక్కల గ్రామ ప్రజలు నాయకులు సూర్య నాయక్ తండ మాజీ ఎంపీటీసీ జరుపులా రెడ్డి నాయక్ మాజీ సర్పంచ్ భూక్య రమేష్ మాజీ ఉపసర్పంచ్ అజ్మీర లక్ష్మణ్ గంగిరెని గూడెం మాజీ సర్పంచులు పోతు కృష్ణమూర్తి శానం పరమేష్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు అజ్మీర సుమన్ రఘు వేముల రమేష్ ఐకెపి సెంటర్ భుక్య భాస్కర్ గ్రామ మాజీ వార్డు మెంబర్స్ దాసు జగన్ నిజాంపల్లి మాజీ సర్పంచ్ బాపురెడ్డి వసంతపూర్ మాజీ సర్పంచ్ ప్రేమ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు



మహబూబాబాద్ జిల్లా, అక్టోబర్ 22 (తీన్మార్ న్యూస్): మంగళవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లాలోని మరిపెడ, డోర్నకల్ మున్సిపల్ పరిధిలలో జరుగుతున్న అభివృద్ధి పనుల ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. మరిపెడ నుండి మహబూబాబాద్ రోడ్డు, రాజీవ్ విగ్రహం, కార్గిల్ చౌరస్తా, మాకుల పెద్ద చెరువు, డోర్నకల్ గొల్ల బజార్, టీచర్స్ కాలనీ, ముత్యాలమ్మ గుడి రోడ్డు, భగత్ సింగ్ విగ్రహం సెంటర్, బతుకమ్మ పార్క్‌లలో మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో కలెక్టర్ పర్యటించారు. తెలంగాణ అర్బన్ ఫైనాన్స్, మౌలిక వసతుల కల్పన ద్వారా అభివృద్ధి పనులు నిర్వహించుటకు అవసరం ఉన్నచోట ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ విభాగం సిబ్బందిని ఆదేశించారు. మున్సిపల్ పరిధిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అంతర్గత రోడ్లు, డ్రైనేజ్, సానిటేషన్,నిర్వహించాలని సూచించారు. పన్నుల వసూల లక్ష్యం పూర్తి చేయాలని, తద్వారా పట్టణాల అభివృద్ధి వేగవంతం అవుతుందని అన్నారు. పచ్చదనం, పరిశుభ్రత, ఆరోగ్యం తడి చెత్త, పొడి చెత్త లపై ప్రజలకు అవగాహన కల్పించాలని మున్సిపల్ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు వెంకటస్వామి, నరేష్ రెడ్డి, డిఇలు సంబంధిత సిబ్బంది ఉన్నారు.

# చేపపిల్లల పంపిణీ మత్స్యకారులకు వరం

**చేప పిల్లల పంపిణీ గ్రామాల్లో పండగ వాతావరణం**

**సీఎం రిలీఫ్ ఫండ్ షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ**

**ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి**



దేవరకద్ర, అక్టోబర్ 22 (తీన్మార్ న్యూస్): చేప పిల్లల పంపిణీ మత్స్యకారులకు వరమని, మత్స్యకారుల సంక్షేమాభివృద్ధే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా భూత్పూర్ మండలం మదిగట్ల, పాత మొల్గర గ్రామాలలో తెలంగాణ ప్రభుత్వం మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఉచితంగా చేప పిల్లల పంపిణీ, చెరువులోకి చేప పిల్లలను వదిలే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై సంబంధిత అధికారులు, స్థానిక నాయకులతో కలిసి చేప పిల్లలను వదిలిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ చేప పిల్లల పంపిణీ గ్రామాల్లో పండగ వాతావరణంలో జరగాలని సూచించారు.

నియోజకవర్గంలోని చెరువులలో ఉచితంగా చేపలు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, దానికోసం పెద్ద ఎత్తున చేప పిల్లలను మత్స్యశాఖ ఆధ్వర్యంలో సిద్ధంగా ఉంచామని పేర్కొన్నారు. గతంలో మత్స్యకారులు ప్రభుత్వాన్ని చేప పిల్లలు ఇవ్వండి అని మొరపెట్టుకున్న స్పందించలేదని, తమ ప్రభుత్వంలో అడగకున్న బాధ్యతగా చేప పిల్లలను అందజేశామని తెలిపారు. మీ అందరి ఆశీస్సులతో తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని అన్నారు. మీరందరూ ప్రజా ప్రభుత్వానికి అండగా ఉండాలని మత్స్యకారులను ఈ సందర్భంగా కోరారు. అనంతరం,భూత్పూర్ మండలానికి చెందిన పలు గ్రామాలకు సంబంధించిన సీఎం రిలీఫ్ ఫండ్, షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు అధికారులు, స్థానిక నాయకులతో కలిసి చెక్కులు పంపిణీ చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామాల ప్రజలు అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఈనెల 29న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన సదస్సు

**ముఖ్యఅతిథిగా హాజరుకానున్న హరీష్ రావు**



వనపర్తి జిల్లా, అక్టోబర్ 22 (తీన్మార్ న్యూస్): మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యములో ఈ నెల (అక్టోబర్) 29న రైతాంగ ప్రజల నిరసన సదస్సు తలపెట్టనున్నట్లు, ఇట్టి కార్యక్రమానికి వేలాదిమంది రైతులతో భారీ నిరసన చేపట్టనున్నట్లు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టి.హరీష్ రావు. మాజీ మంత్రి హాజరు కానున్నారని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలిపారు. సిద్దిపేట సీనియర్ శాసనసభ్యులు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యములో, రైతు సదస్సుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి ప్రజాసంక్షేమ పథకాలకు తిలోదకాలు ఇచ్చిన ప్రభుత్వ చర్యలపై సమరభేరి మోగిస్తామని బి.ఆర్.ఎస్ పార్టీ ముఖ్యనాయకులు తీర్మానం చేశారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి ఎస్.నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ, అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా రైతులకు ఋణ మాఫీ చేయకుండా, రైతు భరోసా, రైతు భీమా ఇవ్వకుండా మోసం చేసి రైతులను అరిగోస పెడుతుందని రైతులు తీవ్ర ఆవేదనలో ఉన్నారని, బాధ్యతగల ప్రతిపక్షంగా రైతుల పక్షాన పోరాడాలని పిలుపు నిచ్చారు.ఈ రైతు సదస్సులో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ప్రతిమహిళకు 2500, యువతులకు స్కూటీలు, కళ్యాణ లక్ష్మితో పాటు, తూలం బంగారం, 4వేల ఆసరా ఫించన్లు, నిరుద్యోగ భృతి, కె.సి.ఆర్ కిట్టు, తదితర హామీలు ఇవ్వకుండా మోసం చేసిన ప్రభుత్వ విధానాలను ప్రజలకు వివరించి అన్ని వర్గాలతో పాటు మహిళా రైతులను, మహిళను అధిక సంఖ్యలో పాల్గొనేటట్లు చేయాలని పిలుపునిచ్చారు. ఫోన్ ద్వారా టి.హరీష్ రావు గారు నాయకులకు సందేశం. నిరంజన్ రెడ్డి గారి హయాములో వ్యవసాయం పండుగ. టి.హరీష్ రావు మాజీ మంత్రి వర్యులు. ఈరోజు జరిగిన నియోజకవర్గ ముఖ్యనాయకుల సమావేశంను ఉద్దేశించి ఫోన్ ద్వారా హరీష్ రావు మాట్లాడుతూ. నిరంజన్ రెడ్డి నాయకత్వములో, మీరు పనిచేయడం అదృష్టం అని అన్నారు. మీ నియోజకవర్గంలో నిరంజన్ రెడ్డి అభివృద్ధిని హై స్పీడ్ తో పరుగులెత్తించారని రోడ్ల విస్తరణ, వ్యవసాయ కళాశాల, ఫిషరీస్ కళాశాల, చెరువుల నిర్మాణం, జె ఎన్ టి యు కళాశాల, ఐ.టి టవర్, వంటి విన్నూత్న అభివృద్ధి సాధించి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపారని అన్నారు. ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలు నానా తిప్పలు పడుతున్నారని 29న జరిగే రైతు సదస్సుతో రాష్ట్ర ప్రభుత్వంపై సమరభేరి మోగించి రేవంత్ రెడ్డి మెడలు వచ్చి హామీలు అమలుకై పోరాటం చేద్దామని పిలుపు ఇచ్చారు.ఉత్సాహంగా సమావేశములో పాల్గొన్న నాయకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ బి.లక్ష్మయ్య, పెండం కురుమూర్తి యాదవ్, పి.రమేష్ గౌడ్, గంధం పరంజ్యోతి, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, మండల పార్టీ అధ్యక్షులు రఘురామ రావు, మాణిక్యం, వనం రాములు, వేణు, బి.బాలరాజు, రాళ్ళ కృష్ణయ్య, మాజీ ప్రజాప్రతినిధులు కృష్ణా నాయక్, లక్ష్మమా రెడ్డి, రఘుపతి రెడ్డి,సామ్యా నాయక్, పెద్దింటి వెంకటేష్, జగన్నాథం నాయుడు, చంద్రశేఖర్ నాయక్, జాతృణాయక్, నాగన్న యాదవ్, బండారు కృష్ణ, కంచ రవి, ప్రేమ్ నాథ్ రెడ్డి, ఉ ంగ్లమ్ తిరుమల్, స్టార్ రహీమ్, గులాం ఖాదర్ ఖాన్, జోహబ్ హుస్సేన్, సూర్య వంశపు గిరి, చిట్యాల రాము, తదితరులు పాల్గొన్నారు.

# పీహెచ్సీ అధికారులతో డిఎం అండ్ హెచ్ఓ సమీక్షా





మహబూబాబాద్, అక్టోబర్ 22 (తీన్మార్ న్యూస్): మంగళవారం తొర్రూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖధికారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, పల్లె దవఖానా, సమీక్షా సమావేశము డాక్టర్. జి మురళీధర్ డిఎంహెచ్ఓ అధ్యక్షతన జరిగినది. ముందుగా ప్రపంచ అయోడిన్ లోప రుగ్మతల నివారణ వారోత్సవ అవగాహన కార్యక్రమంలో భాగంగా పోస్టర్ లను, కరపత్రాలను ఆవిష్కరించారు. ఉన్నతాధికారుల ఆదేశాలకు అనుగుణంగా సీజనల్ వ్యాధుల నియంత్రణలో గత మూడు నెలలుగా పాటు ఇంటింటి సర్వే, ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహించడం ద్వారా సీజనల్ వ్యాధులను నియంత్రించగలిగామని అలాగే అన్ని ఆరోగ్య కార్యక్రమాలకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని అందుకోసం అందరూ కలసి కట్టుగా కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భముగా డిఎంహెచ్ఓ. డాక్టర్. మురళీధర్ అన్ని కార్యక్రమాలు సమీక్షించారు. లక్ష్య సాధన కోసం ప్రతి ఒక్క వైద్యుడు సిబ్బంది బాధ్యతతో పని చేయాలని, నిబద్దత, సమయపాలన పాటించాలని ప్రణాళిక బద్దంగా పని చేయాలని సూచించారు. మాతా, శిశు సంక్షేమ కార్యక్రమంలో భాగంగా 100 శాతం గర్భిణీ లను 12 వారాలలోపే గుర్తించి నమోదు చేయాలని, అనిమియా ను త్వరితగతిన గుర్తించి పూర్తి స్థాయి చికిత్స ను అందచేయాలని, 102 వాహనములను ఉపయోగించుకొవాలని, వైద్య అధికారులు బర్త్ ప్లానింగ్ చేసి గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ మాత్రమే పంపించాలని, 100శాతం ఆసుపత్రి ప్రసవాలు చేయాలని, సాధారణ ప్రసవాలను పెంచుతూ సి-సెక్షన్ ప్రసవాలను తగ్గించాలని సూచించారు. పుట్టుకతో వచ్చే రుగ్మతలు గుర్తించి చికిత్స అంద చేయాలని వయస్సు,ఎత్తుకు తగిన బరువులేని వారిని గుర్తించి చికిత్స ను అంద చేయాలని, ఆర్‌బిఎస్‌కే బృందాల ద్వారా స్క్రినింగ్ నిర్వహించి అవసరమైన వారిని పిహెచ్‌సి వైద్యాధికారులు పరీక్షించాలని అంగన్వాడీ కార్యకర్తలతో సమన్వయంతో పని చేయాలన్నారు. ఎన్‌సిడి వ్యాధుల స్క్రినింగ్ లో భాగముగా డయబెటిస్, హైపర్ టెన్షన్ రోగులకి ప్రతి నెల ఉచితంగా మందులు అందచేయాలని ఎక్కడ కూడా మందుల కొరత లేకుండా చూడాలని, పల్లె దవఖానా వైద్యాధికారులు పిహెచ్‌సి వైద్యాధికారులతో సమన్వయంతో పని చేయాలని,ఓపి తరువాత వైద్యాధికారులు ఉప కేంద్రాలలో పని తీరును పర్యవేక్షించాలన్నారు. ప్రతి రిపోర్టులను ఎప్పటికప్పుడు ఆన్ లైన్లో అప్ లోడ్ చేయాలని,ఈ ఔషధి పోర్టల్లో మందుల వివరాలను ప్రతి రోజు నమోదు చేయాల న్నారు. టెలీ కన్సల్టేషన్, ఈ - సంజవనీ సేవలను మరింత మెరుగ్గా అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం, ఎన్ సి డి ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ సుధీర్ రెడ్డి, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కే ప్రసాద్, డీపీఎంవోలు రవీందర్ రావు వనకర్ సబ్ యూనిట్ అధికారి రామకృష్ణ, శ్రీరామ్ ఎన్ హెచ్ఎండిపీఓ రుక్మద్దీన్, ప్రాథమికఆరోగ్య కేంద్ర, వైద్యఅధికారులు డాక్టరు జ్వలిత, డాక్టర్ రవి, చైతన్య, ప్రియాంక, నందనదేవి, శారద, మీరాజ్ ,పల్లె దవఖానా వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కరించుకోగలం

**- గోకినేపల్లి వెంకటేశ్వరరావు సీపీఐ(ఎం.ఎల్) రాష్ట్ర సభ్యులు**





నేరేడుచర్ల, అక్టోబర్ 22 (తీన్మార్ న్యూస్): బలమైన ప్రజా ఉద్యమాల నిర్మాణం ద్వారానే ప్రజా సమస్యలను పరిష్కరించుకోగలమని సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు గోకినేపల్లి వెంకటేశ్వరరావు అన్నారు. ఈరోజు నేరేడుచర్ల పట్టణంలోని రవన్న నగర్లో కామ్రేడ్ వాసపల్లయ్య అధ్యక్షతన కోదాడ హుజూర్నగర్ డివిజన్ల సంయుక్త జనరల్ బాడీ నిర్వహించడం జరిగింది.దీనికి ముఖ్య వక్తగా పార్టీ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు గోకినేపల్లి వేంకటేశ్వర రావు పాల్గొని మాట్లాడుతూ పాలకవర్గ పార్టీలు ప్రజా సమస్యలను పరిష్కరించ డంలో విఫలం చెందాయని ఆరోపించారు. ఎన్నికలకు ముందు అనేక రకాల వాగ్దానాలు చేసినటువంటి పాలకవర్గ పార్టీలు ఎన్నికల అనంతరం వారు చేసిన వాగ్దానాలను విస్మరించి, ఒకరిపై మరొకరు నిందలు వేస్తూ బురదలు చల్లుతూ కాలయాపన చేస్తున్నారే తప్ప, సమస్యల పరిష్కారం కోసం ఏ మాత్రం కృషి చేయడం లేదని అన్నారు. రోజురోజుకు పెరుగుతున్న సమస్యలతో ప్రజాజీవనం అస్తవ్యస్తమవుతుందన్నారు. సమస్యలను పరిష్కరించాలని జనం రోడ్ల మీదికి వస్తున్నారని అన్నారు. నిరుద్యోగం, అధిక ధరలు, దోపిడీలు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యలను పరిష్కరించమని ప్రజలు డిమాండ్ చేస్తుంటే,పాలకవర్గాలు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నాయి అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఒక మతోన్మాద పార్టీగా అవతరించి హిందుత్వం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతూ ప్రజలను చీల్చుతుందన్నారు. కొత్త చట్టాల పేరుతోటి ప్రజా ఉద్యమాలను అనచటానికి అనేక కుటిల ప్రయత్నాలు చేస్తుందని ఆరోపించారు. అలాగే రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం వారానికి రెండుసార్లు ఢిల్లీ యాత్రలు చేస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా, రకరకాల కుంటి సాకులతో హామీల అమలు వాయిదా వేస్తుంది అన్నారు. అందుకని ప్రజలు, ప్రజాతంత్ర వాదులు, విప్లవ కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మించడం ద్వారానే పాలకవర్గాల మెడలు వంచి ప్రజా సమస్యలను పరిష్కరించుకోగలము అన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కోదాడ హుజూర్నగర్ సంయుక్త డివిజన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కమిటీకి కార్యదర్శిగా వాసపల్లయ్య, సహాయ కార్యదర్శులుగా చెరుకు ఎల్లయ్య, సయ్యద్ హుస్సేన్ లతో పాటు మరో ఎనిమిది మందితో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్, ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు) జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు నాయకులు పేర్ల నాగయ్య, టియుసీఐ జిల్లా అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, పివైఎల్ జిల్లా నాయకులు వాస కరుణాకర్,పార్టీ నాయకులు చెర్కు ఎల్లయ్య, గణేష్, అంబటి భిక్షం, మహేష్,పావని లక్ష్మి సత్యక్క, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సీఆర్పీఎఫ్ పాఠశాలలో బాంబు కలకలం

**గుర్తు తెలియని వ్యక్తులు ఈ-మెయిల్ ద్వారా బెదిరింపులు**

**విద్యార్థులను క్షేమంగా ఇంటికి తరలించిన యాజమాన్యం**

**బాంబూ స్క్వాడ్తో తనిఖీ చేస్తున్న పోలీసు బలగాలు**






జవహర్ నగర్, అక్టోబర్ 22 (తీన్మార్ న్యూస్): జవహర్ నగర్ కార్పొరేషన్లోని సీఆర్పీఎఫ్ పాఠశాలలో బాంబు కలకలం రేపింది. గుర్తు తెలియని దుండగులు సోమవారం రాత్రి 11:44 నిమిషాలకు సీఆర్పీఎఫ్ పాఠశాల ఈ-మెయిల్ ద్వారా బెదిరింపు సందేశం పంపారు. పోలీసు నిఘా వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం జవహర్నగర్ కార్పొరేషన్లోని సీఆర్పీఎఫ్ పాఠశాలకు అగంతకులు పాఠశాల గదుల్లో బాంబులు అమర్చామని మెయిల్ ద్వారా సందేశం పంపారు. మంగళవారం ఉదయం పాఠశాలకు వచ్చిన యాజమాన్యం మెయిన్ఐడీని తెరవగానే మీ పాఠశాల గదుల్లో బాంబులు అమర్చామని గుర్తు తెలియని అంగతకులు పంపిన సందేశాన్ని చూసి అప్రమత్తమయ్యారు. పాఠశాలకు చేరుకున్న విద్యార్థులను వెంటనే బస్సులు, ఆటోలలో తమ ఇళ్లకు సురక్షితంగా చేర్చారు. తమిళనాడు డిప్యూటీ సీఎం భార్య పేరు మీద దుండగులు తప్పుడు గుర్తింపును సృష్టించి కలకలం రేపారని పోలీసు వర్గాలు తెలిపాయి. బృందాలుగా ఏర్పడి తనిఖీలు కొనసాగుతున్నాయని పోలీసులు పేర్కొన్నారు. మల్కాజిగిరి డీసీపీ పద్మజా ఐపీఎస్, రాచకొండ సీపీ సుధీర్ బాబు ఐపీఎస్, కుషాయిగూడ ఏసీపీ మహేశ్, సీఐ సైదయ్య, ఎస్సైలు, సీఆర్పీఎఫ్, ఆర్పిఎఫ్, డీబీ, క్రైం, వివిధ భద్రతా బలగాల పోలీసులు తనిఖీలో పాల్గొన్నారు.

# ఎర్రజెండానే ప్రజలకు అండ

**- ప్రజాసమస్యల పరిష్కారమే సీపీఎం లక్ష్యం**
**- పేద ప్రజల పక్షాన నిత్యం పోరాటం చేసే పార్టీ సిపిఎం**
**- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి**



నేరేడుచర్ల, అక్టోబర్ 22 (తీన్మార్ న్యూస్): పేద ప్రజల పక్షాన నిత్యం పోరాటం చేసే పార్టీ సిపిఎం అని సూర్యాపేట జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. మంగళవారం నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామంలో జరిగిన నేరేడుచర్ల పట్టణ 8వ మహాసభ కు ముఖ్యఅతిథిగా హాజరై,మాట్లాడుతూ సిపిఎం పార్టీ పేద ప్రజల, రైతులు పక్షాన ఎన్నో ప్రజా పోరాటాలు, ఉద్యమాలు చేసిందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పెట్టుబడి దారుల కోసమే పనిచేస్తుందని, మోడీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాల రాసిందని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందన్నారు. జమిలి ఎన్నికలు రాజ్యాంగ విరుద్ధమని, సమైక్య స్ఫూర్తికి వ్యతిరేకమని జమిలి ఎన్నికల విధానాన్ని రద్దు చేయాలని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. పదేళ్ల పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం దోచుకుంది తప్ప ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. గత మూడు సంవత్సరాల నుండి సిపిఎం పార్టీ నిర్మాణం, ప్రజా పునాది, విస్తరణ, లోపాలపై చర్చించుకొని రానున్న మూడు సంవత్సరాల కాలంలో భవిష్యత్ ఉద్యమ నిర్మాణ కర్తవ్యాలు తీసుకొని నూతన నాయకత్వంతో ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని ప్రజలంత మద్దతు తెలపాలని అన్నారు. అంతకు ముందు గ్రామంలో ర్యాలీ నిర్వహించి పార్టీ ప్రతాకాన్ని మొగిలిచర్ల రుద్రమ్మ ఆవిష్కరించారు. అనంతరం జరిగిన మహాసభకు అధ్యక్ష వర్గంగా కొండపల్లి వరలక్ష్మి, సట్టు. శ్రీను వ్యవహరించగా, పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల. నగేష్ నిర్మాణ నివేదికను ప్రవేశపెట్టారు. ఈ మహాసభలో సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు, నాగారపు పాండు జిల్లా కమిటీ సభ్యులు కందగట్ల అనంత ప్రకాష్, ఎస్కె యాకూబ్, పల్లె వెంకటరెడ్డి, వట్టెపు సైదులు, దుగ్గి బ్రహ్మం, సిరికొండ శ్రీను, మర్రి నాగేశ్వరరావు, సట్టు. వెంకన్న, పాతూరి శ్రీనివాసరావు, నీలా రామ్మూర్తి, దోరేపల్లి వెంకటేశ్వర్లు, కాసాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతకు చర్యలు చేపట్టాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**




హనుమకొండ జిల్లా, అక్టోబర్ 22 (తీన్మార్ న్యూస్): జిల్లాలో రోడ్డు భద్రతకు సంబంధించి అన్ని చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్, జిల్లా రోడ్డు భద్రత కమిటీ ఛైర్మన్ పి. ప్రావీణ్య వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ (డి.ఆర్.ఎస్.సి) సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బీ, పోలీస్, రవాణా, మున్సిపల్, ఆర్టీసీ, జాతీయ రహదారులు, వైద్య ఆరోగ్యశాఖ, తదితర శాఖల ఉన్నతాధికారులు పాల్గొని రోడ్డు భద్రతకు తీసుకుంటున్న చర్యల గురించి సమావేశంలో వివరించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాలు చోటు చేసుకున్న ప్రాంతాలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు ప్రమాదాలపై కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. జాతీయ రహదారుల శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న రోడ్డు నిర్మాణాల పనులను 15 రోజుల్లోగా పూర్తి చేయాలన్నారు. వరంగల్ ఎన్ఐటీ తో ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ ఈఈ సురేష్ బాబు, డీసీపీలు రవీందర్, సలీమా, ఏసీపీలు కిషోర్ కుమార్, దేవేందర్ రెడ్డి, తిరుమల్, సత్యనారాయణ,ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రస్తుత సీజన్ కే సన్నరకం వరికి రూ.500 బోనస్

**48 గంటల్లోనే రైతుల ఖాతాలో డబ్బులు**
**ధాన్యం సేకరణ పకడ్బందీగా నిర్వహించండి**
**రైతులు ఇబ్బందులు పడితే కఠినచర్యలు**
**దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి**



దేవరకద్ర, అక్టోబర్ 22 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ప్రతిష్టాత్మకంగా ఈ సీజన్ నుంచే సన్న రకం వరి ధాన్యంపై రూ.500 బోనస్ ఇవ్వనున్నట్లు దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా భూత్పూర్ మండలం పాత మొల్గర గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే 48 గంటల్లోనే డబ్బులు రైతుల ఖాతాల్లో పడతాయని తెలిపారు. ధాన్యం సేకరణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. గతంలో రైతులు పంటను కల్లలలో పెట్టుకుని కొనుగోలు కేంద్రాల కోసం ఎదురుచూసే వారిని, తమ ప్రభుత్వం 15 రోజులు ముందుగానే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని, ఇది రైతులపై కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధి అని పేర్కొన్నారు. గతంలో తరుగు పేరిట ఐదు నుండి ఆరు కిలోలు బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల వద్ద దోచుకుందని విమర్శించారు. ధాన్యం తూకాల్లో మోసాలకు తావు లేదని స్పష్టం చేశారు. గ్రేడ్.ఏ ధాన్యానికి క్వింటాలుకు 2320 మద్దతు ధర,సాధారణ రకానికి 2300 రూపాయలు గా ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించిందని అన్నారు. రైతులకు కొనుగోలు కేంద్రాలలో ఇబ్బందులు కలగకుండా చూడాలని, ఎక్కడైనా అధికారులు, సిబ్బంది తప్పిదంతో రైతులు ఇబ్బందులు పడినా,బిల్లుల చెల్లింపులో జాప్యం చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రైతులు అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆదివాసీ పోరుబిడ్డ కొమురం భీమ్

**మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**



హనుమకొండ, అక్టోబర్ 22 (తీన్మార్ న్యూస్): బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో ఘనంగా కొమురం భీమ్ జయంతి నిర్వహణ నాయిని నర్సింహా రెడ్డి వర్ధంతి నిర్వహణ, జల్ జంగల్ జమీన్ నినాదంతో ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన యోధుడు అని తెలిపారు. ఆదివాసులకు జరుగుతున్న అన్యాయంపై పోరాడిన పోరుబిడ్డ అని కొనియాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆదివాసీ బిడ్డ కొమురం భీమ్ కు సముచిత గౌరవం ఇవ్వడం జరిగిందని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ నాయకత్వం కొమురం భీమ్ పేరిట జిల్లా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కొమురం భీమ్ జయంతులు, వర్ధంతులు అధికా రికంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. నాయిని నర్సింహా రెడ్డి కార్మిక పక్షపాతి తెలంగాణ ఉద్యమంలో వారు ఎంతో కీలక భూమిక పోషించారు, టీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యులుగా వారు పార్టీకి ఎంతో సేవ చేశారు. కార్మిక శాఖ మంత్రిగా హెూం శాఖ మంత్రిగా వారు తెలంగాణకు ఎనలేని సేవలు చేశారు. కార్మికుల కోసం అనేక చట్టాలను అమలు చేయడంలో వారు కీలకంగా వ్యవహరించారు. కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్లు సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్, మర్రి యాదవ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్లు జనార్దన్ గౌడ్, పులి రజినీకాంత్, నాయకులు నయీముద్దీన్, సుంచు కృష్ణ, జానకి రాములు, యాకుబ్, కోటేశ్వర్ రావు, విజయ్, రఘు, రామ్మూర్తి, శ్రీధర్ రావు, గౌస్, ప్రశాంత్, శ్రీకాంత్, రాకేష్, స్నేహిత్, శ్రీనివాస్, దేవమ్మ, రాజేష్, మహమూద్, రజినీ కుమార్, వెంకన్న, కనకరాజు, చిన్న, మహేష్, వీరు, ఖలీల్, రాజు తదితరులు పాల్గొన్నారు

# షెడ్యూలు కులాల అభ్యున్నతికి నిరంతర కృషి




జనగామ జిల్లా, అక్టోబర్ 22 (తీన్మార్ న్యూస్): షెడ్యూల్ కులాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా తెలిపారు. మంగళవారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ సంబంధిత పోలీస్, రెవెన్యూ అధికారులతో, కమిటీ సభ్యులతో జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. డిసిపి రాజమహేంద్ర నాయక్ తో జిల్లా కలెక్టర్ పాల్గొని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారం, అంబేద్కర్ భవనం, ఎస్సీ ఎస్టీ వసతి గృహాలు, స్టడీ సర్కిల్ భవనం ల ఏర్పాటు మొదలగు అంశాల మీద సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మా పరిధిలో ఆర్థిక సహాయం అందించే కేసులు పెండింగ్ లో లేవన్నారు. కోర్టు పరిధిలో ఉన్న కేసులు త్వరగా పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తున్నామన్నారు. వసతి గృహాల విద్యార్థులందరూ ఒకే చోట విద్యను అభ్యసించే విధంగా స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ పరిధిలో 25 ఎకరాలలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. అంబేద్కర్ భవనం, స్టడీ సర్కిల్ భవనం నిర్మాణాలకు ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలు అందగానే తగిన భూమి ని కేటాయిస్తామన్నారు. Sc, st విద్యార్థులకు నాన్యమైన విద్య ను అందించడానికి కొత్త బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ అనుమతుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలని పంపిస్తామన్నారు. డిసిపి రాజమహేంద్ర నాయక్ మాట్లాడుతూ తమ పరిధిలో ఉన్న sc st అట్రాసిటీ కేసులను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి విక్రమ్,ఏసిపి లు, విజిలెన్స్ మనటరింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ రాజమౌళి, రాగల్ల ఉపేందర్, జి కృష్ణ సత్యనారాయణ, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# శిశుగృహాను సందర్శించిన కలెక్టర్



హనుమకొండ జిల్లా, అక్టోబర్ 22 (తీన్మార్ న్యూస్): మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ అనుబంధ సంస్థ ప్రత్యేక దత్తత విభాగం శిశు గృహను మంగళవారం రోజున జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య సందర్శించారు. ఈ సందర్భంగా వసతులను పరిశీలించారు అనంతరం జిల్లా సంక్షేమ అధికారి, బాలల సంక్షేమ సమితి,బాలల పరిరక్షణ విభాగం, శిశుగృహ అధికారులతో సమీక్ష నిర్వహించారు, కాగా శిశు గృహాలో ప్రస్తుతం ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించిన వదిలివేయబడిన పిల్లలకు, సరెండర్ చేసిన పిల్లలకు, రక్షణ సంరక్షణ అవసరం ఉన్న పిల్లలకు ఆయా జిల్లాల బాలల సంక్షేమ సమితి వారి ఆదేశాలమేరకు ఆశ్రయం కల్పిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి తెలియచేసారు, ప్రస్తుతం 11 మంది పిల్లలు ఆశ్రయం పొందుచున్నారని ఒకరికి దత్తత ప్రక్రియకు ఎంపిక కాబడగా మరో ఇద్దరు టై%శీ% లైన్ లో ఉన్నారని, మిగతా వారు రక్షణ సంరక్షణ అవసరం ఉన్న పిల్లలని తెలియచేసారు. ప్రస్తుతం ఒకే శిశు గృహాలో రెండు యూనిట్లు కొనసాగుచున్నవని దీనివల్ల నిబంధనల ప్రకారం కెపాసిటీ సరిపోదని తెలియచేయగా హనుమకొండ, వరంగల్, జనగాం జిల్లాలను కలిపి హనుమకొండ సెంటర్ పాయింట్ గా ఒక యూనిట్, మహబూబాబాద్ ములుగు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలను ఒక యూనిట్ గా కలిపి మహబూబాబాద్ జిల్లాను సెంటర్ పాయింట్ గా చేయాలని అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా సంక్షేమ అధికారిని ఆదేశించారు. అలాగే వెకెన్సీలో ఉన్న ఆయా పోస్టుల గురించి రాష్ట్ర సంచాలకులకు తెలియచేసి నియామక ఏర్పాట్లకోసం చర్యలు తీసుకోవాలని మరియు జిల్లాల్లో లోని GMH మదర్ మిల్క్ బ్యాంక్ నుండి శిశు గృహ పిల్లలకు పాలు అందించాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె లలితా దేవి, జిల్లా బాలల సంక్షేమ సమితి ఛైర్పర్సన్ అన్నమనేని అనిల్ చందర్ రావు, సభ్యులు డాక్టర్ పరికీ సుధాకర్, జిల్లా బాలల పరిరక్షణ ఇన్చార్జి అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్, ఇన్స్టిట్యూషనల్ ప్రొటెక్షన్ అధికారి ఎం మౌనిక, శిశు గృహ మేనేజర్ దూడం నగేష్, సోషల్ వర్కర్ సంగి చైతన్య తదితరులు పాల్గొన్నారు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు

# ఘనంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న విజయోత్సవ సభ

**- అచ్చునూరి కిషన్'ని సన్మానించిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న**



హైదరాబాద్, అక్టోబర్ 22 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ లోని శోభా గెస్ట్ హౌస్ లో నిర్వహించిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న విజయోత్సవ ఆత్మీయ సన్మాన సభ కార్యక్రమానికి అచ్చునూరి కిషన్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా నుంచి టీమ్ సభ్యులు వెళ్లి ముందుగా తీన్మార్ మల్లన్న ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న టీమ్ సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతూ ములుగు జిల్లాలో సామాన్య ప్రజలకు అండగా నిలిచి వారికి భరోసానిచ్చే నిర్ణయాలు తీసుకోవాల్సిందిగా తెలియజేశారు. మీకు ఎలాంటి ఇబ్బందులూ వచ్చిన మీకు నేను అండగా ఉంటానని భరోసానిచ్చారు. ఈరోజు ఎమ్మెల్సీ గెలుపు అనేది టీమ్ సభ్యులైన మీ అందరి కృషినే అని కొనియాడారు. తదనంతరం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గెలుపు కోసం, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ములుగు జిల్లా ఇంఛార్జ్గా క్రియాశీల పాత్ర వహించి ములుగు జిల్లా నుంచి అత్యధికంగా ఓటింగ్ శాతాన్ని తీసుకురావడంలో అహర్నిశలు కృషి చేసిన రాష్ట్ర కమిటీ సభ్యులు అచ్చునూరి కిషన్ ని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న శాలువాతో సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్తా శ్రీనివాస్, బొల్లె రమేష్, ముత్తెబోయిన ప్రసాద్, దురశెట్టి విజయ్ కుమార్, సిపతి రాజు, బండి వంశీ కృష్ణ, స్వామి, మోహన్ దాస్, జిల్లా, మండల టీమ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యుల నియామకానికి చర్యలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, అక్టోబర్ 22 (తీన్మార్ న్యూస్): మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా వైద్యాధికారి, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు, టిజి ఎంఎస్ఐడిసి, వైద్యులతో సిబ్బంది ఖాళీలు, ఆరోగ్య ఉప కేంద్రాలు నిర్మాణానికి అనువైన స్థలం కేటాయింపు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు, సౌకర్యాలు కల్పన, ఖాళీ పోస్టులు నియామకానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొత్తం వైద్య సిబ్బంది,అందుబాటులో ఉన్న సిబ్బంది, పోస్టులు ఖాళీలపై జిల్లా వైద్యాధికారి, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు సంయుక్త నివేదికలు అందచేయాలని పేర్కొన్నారు. సమీక్షలో ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణ పనుల పురోగతిని తెలుసుకున్న కలెక్టర్ త్వరితగతిన ప్రక్రియ పూర్తిచేసేలా కృషి చేయాలని ఆదేశించారు. ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణానికి అనుకూలమైన భూమి కేటాయించాలని సూచించారు. పలు మండలాల్లో ఉన్న ఉప ఆరోగ్య కేంద్రాలు తగిన సదుపాయాల లేమితో ఉండటాన్ని పరిగణలోకి తీసుకొని, ఆయా కేంద్రాలకు తక్షణమే అవసరమైన వైద్య పరికరాలు, సౌకర్యాలు కల్పన నివేదికలు అందజేయాలని స్పష్టం చేశారు. వైద్య సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా డ్యూటీ రోస్టర్ నిర్వహణను కట్టుదిట్టంగా పాటించాలని ఆదేశించారు. ఆసుపత్రుల్లో విధులు సక్రమంగా నిర్వహిస్తున్నారో లేదో రెగ్యులర్గా సమీక్షించే కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. సౌకర్యాలు కల్పనకు అవసరమైన నిధులు మంజూరుకు చర్యలు తీసుకుంటా మని తెలిపారు. ఈ నిధుల ద్వారా ఉప కేంద్రాలలో అన్ని విధాలా మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని తద్వారా జిల్లాలో ఆరోగ్య సేవలను మరింత మెరుగుపరచాలని కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు డా నవీన్ కుమార్, టిజిఎంఎస్ఐడిసి ఏఈ రవికిరణ్, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి నిర్మాణానికి భూసేకరణ వేగవంతం చేయాలి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, అక్టోబర్ 22 (తీన్మార్ న్యూస్): జాతీయ రహదారి నిర్మాణానికి భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆర్ అండ్ బి కార్యదర్శి దాసరి హరిచందన తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుండి జాతీయ రహదారి నిర్మాణానికి భూ సేకరణ ప్రక్రియపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియా కాన్ఫెరెన్స్ కు ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జాతీయ రహదారి నిర్మాణం కోసం భూ సేకరణ ప్రక్రియలో ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం వేగవంతం చేస్తామని తెలిపారు. పరిహారం అందించుటలో నిర్వాసితులకు పారదర్శకంగా భూ సేకరణ చేస్తామని అన్నారు. భూ యజమానులకు పరిహారం అందించడంలో ఎటువంటి ఆలస్యం లేకుండా, వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జాతీయ రహదారి నిర్మాణం ద్వారా అభివృద్ధికి ఊతమిస్తుందని అన్నారు.

ఈ సమావేశంలో ఆర్డిఓ మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ సమస్యల పరిష్కారానికి బాధ్యతగా కృషి చేయాలి

### నేరం చేసిన వారికి కఠినంగా శిక్ష పడినప్పుడే నేరాలు తగ్గుముఖం

### పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలి

### నెలవారీ సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అక్టోబర్ 22 (తీన్మార్ న్యూస్): మంగళవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ జిల్లా పోలీస్ హెడ్క్వార్టర్స్ నందు గల కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా పోలీసు అధికారులతో నెలవారీ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి అధికారులందరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న పలు కేసులు వివరాలను, వాటి పురోగతిని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. కొత్త కొత్త టెక్నాలజీలతో సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజల ఖాతాల నుండి నగదు మాయం చేస్తున్నారు. ప్రతీ కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి "క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్" ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా బాధ్యతగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని సూచించారు. దొంగతనం కేసుల్లో చోరీ సొత్తును రికవరీ చేసి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలకు అనునిత్యం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ వారిని అప్రమత్తం చేయాలని తెలిపారు.

గంజాయి లాంటి మత్తు పదార్థాలను రవాణా చేసే వారితో పాటు సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహారించాలని తెలిపారు. గుట్కా, మట్కా, జూదం, బెట్టింగు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేయాలని తెలిపారు. రౌడీషీటర్లు మరియు పాత నేరస్తుల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఏర్పాటు చేసుకుని వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తూ ఉండాలని తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. సాధారణ ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తుల పట్ల కఠినమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. విధుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని తెలిపారు. జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రదేశాలను గుర్తించి సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ నివారణాచర్యలు చేపట్టాలని సూచించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పనిచేసే పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ వారి కదిలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకో వాలని సూచించారు. మహిళలు, చిన్నపిల్లలపై అఘాయిత్యాలకు పాల్పడే నేరస్తులపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు. అధికారులందరూ తమ క్రింది స్థాయి సిబ్బందికి ఎప్పటికప్పుడు వ్యక్తిగత జీవితంలో మరియు ఉద్యోగ జీవితంలో ఒత్తిడిని తగ్గించుకునే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు. అనంతరం ఇటీవల హైదరాబాదులో జరిగిన రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్లో ఫింగర్ ప్రింట్స్ విభాగంలో కాంస్య పతకం సాధించిన చంద్రుగొండ ఎస్సై స్వప్నను అభినందించారు. ఈ సమావేశంలో ఇల్లందు డిఎస్పీ చంద్రభాను, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి, ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, జిల్లా పోలీస్ కార్యాలయ ఏవో జయరాజు మరియు సీఐలు, ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ నెల 23న ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకంపై సదస్సు

### జిల్లా పరిశ్రమల అధికారి కె. రమేష్

ములుగు, అక్టోబర్ 22 (తీన్మార్ న్యూస్): ప్రధానమంత్రి ఉపాధి కల్పనా పథకం పరిశ్రమలు మరియు సేవా రంగం యూనిట్లు స్థాపించు కోవాలనుకునే వారికోసం అవగాహన సదస్సు ఈనెల 23న బుధ వారం ఉదయం 10.30 గంటలకు ములుగు జిల్లా కేంద్రం లోని సంక్షేమ భవన్ నందు నిర్వహిస్తున్నట్లు జిల్లా పరిశ్రమల అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. 50 లక్షల వరకు(20 లక్షలు సేవా రంగం, 50 లక్షలు తయారీ రంగం) బ్యాంకు రుణాల ద్వారా అందించడం జరుగుతుంది. అలాగే పది లక్షల పైబడిన ఉత్పత్తుల యూనిట్ లేదా ఐదు లక్షల పైబడిన సేవా యూనిట్ నెలకొల్పులకు అభ్యర్థులు కనీసం 8వ తరగతి ఉత్తీర్ణత అయి ఉండాలని తెలిపారు. ఈ పథకం క్రింద 5 లేదా 10 శాతం లబ్ధిదారుల వాటా కాగా 15 శాతం నుండి 35 శాతం రాయితీలు ఉంటాయి. పథకం వివిధ అంశాలపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు అందుకోసం జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓబీసీ, ఓసి, మహిళలు, వికలాంగులు, మాజీ సైనిక ఉద్యోగులు, అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని అవగాహన కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా ఆయన పేర్కొన్నారు.

# ఆ నలుగురికి ఎన్నికలు పరీక్షే

కరీంనగర్: లోక్‌సభ ఎన్నికల తరువాత.. తెలంగాణలో మరో ఎన్నిక రానుంది. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల వేడి మొదలైంది. ఇప్పటికే.. ముఖ్య నేతలు రంగంలోకి దిగారు. గెలిచే అభ్యర్థులపై దృష్టి పెట్టారు. ఈ ఎన్నికలను మూడు ప్రధాన పార్టీలకు అత్యంత కీలకంగా మారనున్నాయి. పార్టీలతో పాటు.. నలుగురు నేతలకు మాత్రం ఈ ఎన్నికలు సవాలుగా మారనున్నాయి. కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు.. ఫిబ్రవరి చివరి వారంలో జరగనున్నాయి. వచ్చే ఏడాది జనవరి మొదటి వారంలో ఎన్నికల నోటిఫికేషన్ రానుంది. పార్లమెంట్ ఎన్నికల తరువాత ఎన్నిక జరుగుతుండటంతో అన్ని పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ఈ ఎన్నిక అధికార పార్టీ కాంగ్రెస్, ప్రతిపక్ష పార్టీలు బీఆర్ఎస్, బీజేపీకి అత్యంత కీలకంగా మారాయి నలుగురు కీలక నేతలకు ఈ ఎన్నికలు అత్యంత ప్రతిష్టాత్మకంగా మారనున్నాయి.. ప్రభుత్వంలో నెంబర్ 2 గా ఉండే మంత్రి శ్రీధర్ బాబు, ఎప్పుడు దూకుడుగా ఉండి ప్రతిపక్షాలపై ఫైర్ అయ్యే మరో మంత్రి పొన్నం ప్రభాకర్ తోపాటు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు, కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌కు ఈ ఎన్నికలు చాలా కీలకం. ఈ నలుగురు కూడా రాష్ట్రంలో కీలక నేతలుగా ఉన్నారు. దీంతో ఈ ఎన్నికపై ఇప్పటి నుంచే ఫోకస్ పెట్టారు.ఉత్తర తెలంగాణ జిల్లాలో ఎన్నికలు జరుగుతుండటంతో ఇక్కడ మూడు పార్టీలు బలంగా ఉన్నాయి. అధికార పార్టీ ఇక్కడ మెజారిటీ సీట్లు సాధించింది. అదే విధంగా బీఆర్ఎస్, బీజేపీ అసెంబ్లీ ఎన్నికల్లో గట్టి పోటీ ఇచ్చింది. బీజేపీ రాష్ట్రంలో 8 సీట్లు గెలిస్తే.. ఈ జిల్లాల నుంచే 7 చోట్ల విజయం సాధించింది. పార్లమెంట్ ఎన్నికల్లో మాత్రం.. బీజేపీదే పైచేయి సాధించింది. కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ ఎంపీ స్థానాలను కమలం పార్టీ గెల్చుకోగా, పెద్దపల్లి స్థానాన్ని కాంగ్రెస్ గెలుచుకుంది. బీఆర్ఎస్ గట్టి పోటీ ఇవ్వలేకపోయింది.ఇప్పుడు మారిన పరిస్థితిల్లో మరోసారి త్రిముఖ పోటీ ఏర్పడింది. మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ ఈ ఎన్నికలపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. పట్టభద్రుల ఓటర్ల నమోదు చేయించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిస్తున్నారు. కాంగ్రెస్ సానుభూతి పరులను ఓటరుగా నమోదు చేయాలని కోరుతున్నారు. ఈ నాలుగు జిల్లాలో ఇప్పటి నుంచే బలమైన నేత కోసం అన్వేషణ మొదలు పెట్టారు. ఈ నియోజకవర్గంలో ప్రతిపక్ష పార్టీలు బీఆర్ఎస్, బీజేపీ బలంగా ఉన్నాయి. ఈ రెండు పార్టీలను ఎలా ఎదుర్కోవాలనే దానిపై చర్చిస్తున్నారు. ఇప్పటికే ఇద్దరు, ముగ్గురు పేర్లను పరిశీలిస్తున్నట్లు సమాచారం. అయితే.. వాటిని బయటకు లీక్ చేయడం లేదు అధికారపార్టీ.ఇదిలావుంటే, బీఆర్ఎస్. పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటును సాధించలేకపోయింది. గతంలో ఉత్తర తెలంగాణ జిల్లాల్లో గట్టి పట్టు ఉండేది. తాజాగా మరోసారి సత్తా చాటేందుకు ఎమ్మెల్సీ ఎన్నికలను కేటీఆర్ ప్రత్యేక దృష్టి పెట్టారు. ఇప్పటికే నిరుద్యోగ సమస్యపై ఫోకస్ చేశారు. వివిధ ఉద్యోగాల భర్తీలపై ఆందోళన నిర్వహిస్తున్నారు. కేటిఆర్ ప్రస్తుతం సిరిసిల్ల నియోజకవర్గం నుంచీ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. దీంతో ఈ ఎన్నికల్లో గెలిచేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఈ నాలుగు జిల్లాలపై పట్టు ఉన్న నేత కోసం అన్వేషణ మొదలు పెట్టారు. అంతేకాకుండా సర్వే టీమ్ ను కూడా రంగంలోకి దింపారు అధికార పార్టీ కాంగ్రెస్, బీజేపీలను గట్టిగా ఎదుర్కోవాలని పార్టీ శ్రేణులకు పిలుపుస్తున్నారు. ఈ ఎన్నికల ఆధారంగా పార్టీ భవిష్యత్ ఆధారపడి ఉంటుందని రాజకీయవర్గాలు భావిస్తున్నాయి. దీంతో కేటిఆర్.. ప్రతి అంశాన్ని లోతుగా చర్చిస్తున్నారు. అంతేకాకుండా బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులను అప్రమత్తం చేస్తున్నారు. మరింత దూకుడు పెంచాలని కోరుతున్నారు. రాబోయే రోజుల్లో జిల్లాల వారీగా సమావేశాలు నిర్వహించనున్నారు కేటీఆర్.ఇక, భారతీయ జనతా పార్టీకి ఇక్కడ గట్టి పట్టుంది. అసెంబ్లీతోపాటు, పార్లమెంట్ ఎన్నికల్లో సత్తాను చాటింది. బీజేపీలో కీలక నేత, కేంద్ర హోమ్ శాఖ మంత్రి బండి సంజయ్‌కి సైతం ఈ ఎన్నికలు సవాలుగా మారిపోయాయి.. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి మంచి ఫలితాలు వచ్చినా.. ఇప్పుడు పార్టీ ముందుకు వెళ్లాలంటే.. ఎమ్మెల్సీ ఎన్నికలు చాలా కీలకం. ఇప్పటికే ఓటరు నమోదుపై దృష్టి పెట్టారు.

# పటిష్టమైన శాంతిభద్రతల తోనే అభివృద్ధి సాధ్యం

- జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్
- అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం
- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



జగిత్యాల: పటిష్టమైన శాంతిభద్రతల తోనే అభివృద్ధి సాధ్యం ఆని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆన్నారు. విధి నిర్వహణలో, దేశ రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల సంస్మరణ పోలీస్ ఫ్లాగ్ డే ను సోమవారం జిల్లాలో ఘనంగా నిర్వహించారు. సోమవారం పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన అమరవీరుల స్థూపం వద్ద జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, పోలీస్ అధికారులు, అమరవీరుల కుటుంబ సభ్యులతో కలిసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుత ూ... పోలీసు వ్యవస్థ పటిష్టంగా ఉంటే అభివృద్ధి ప్రతి ఒక్కరికి చేరుతుంది అనడానికి మన రాష్ట్రమే నిదర్శనమన్నారు ఈ సమాజం కోరుకునేది శాంతి, స్థిరత్వం,అభివృద్ధి, పోలీస్ శాఖ త్యాగాల ద్వారా ఎన్నో దశాబ్దాలుగా సమాజంలో ప్రతి ఒక్కరికి రక్షణ కల్పిస్తూ , సామాజిక రుగ్మతలను పారద్రోలడం వరకు పోలీసు వ్యవస్థ ఎల్లప్పుడూకార్యదీక్షతో ,సేవాతత్రతతో పని చేస్తుందన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలర్పించి అమరవీరులైన పోలీసుల త్యాగాలు వెల కట్టలేనివి వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ ప్రభుత్వం క్రమం తప్పకుండా ప్రతి ఏటా అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణార్థం పోలీస్ ఫ్లాగ్ డే ను ఘనంగా నిర్వహిస్తోందని చెప్పారు. రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు జిల్లాలో ఉన్న అన్ని పోలీసు స్టేషన్ల లో పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు, కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నాయారు. అసాంఘిక శక్తులతో పోరాడుతూ కార్యనిర్వహణలో అమరులైన పోలీసు సిబ్బందికి పేరు పేరునా నివాళులర్పిస్తూ వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తామని గుర్తు చేసుకుంటూ వారికీ జోహారులర్పించారు. ఆనంతరం జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ... మనం సొసైటీలో శాంతియుతంగా ప్రశాంతంగా జీవిస్తున్నామంటే దానికి బోర్డర్స్ లో పనిచేస్తున్నటువంటి సైనికులు ,సొసైటీలో 24 గంటల పనిచేస్తున్నటు వంటి పోలీసు వారే కారణమన్నారు. పోలీసు అమరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. ప్రజావసరాల కోసం, సంరక్షణ కోసం ఏర్పడ్డ వ్యవస్థ పోలీస్ వ్యవస్థ అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు దేశ అంతర్గత భద్రత, ప్రజల రక్షణ, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సందర్భాల్లోనూ పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు. శాంతిభద్రతలు సక్రమంగా ఉంటే మారుమూల గ్రామాలకు కూడా అభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ తెలిపారు.

విధి నిర్వహణలో అమరులైన వారి కుటుంబ సభ్యులకు సహాయ సహకారాలు అందిస్తూనే వారికి ఎల్లప్పుడూ సపోర్టుగా జిల్లా పోలీస్ ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. విధి నిర్వహణలో,నక్సల్స్ ఏరివేతలో భాగంగా జిల్లాలో అసువులు బాసిన వారిని గుర్తుచేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు , డిఎస్పి లు రవీంద్ర కుమార్, రఘు చంధర్, ఉమా మహేశ్వర రావు, రంగారెడ్డి , డీసీఆర్బీ,సీసీఎస్, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్,లక్ష్మీనారాయణ,రఫీక్ ఖాన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు,కిరణ్ కుమార్,రామకృష్ణ ,వేణు,సి.ఐ లు వేణుగోపాల్,రాం నరసింహారెడ్డి, నీలం రవి,నిరంజన్ రెడ్డి, సురేష్ , ఎస్.ఐ లు, పోలీస్ అమర వీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలి

- ప్రజావాణిలో పాల్గొన్న అదనపు కలెక్టర్లు



పెద్దపల్లి ప్రతినిధి: ప్రజా సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు. అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి సంబంధిత శాఖలకు అదనపు కలెక్టర్ లు కేటాయించి ప్రజల సమస్య లను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని ఆదేశించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 33 దరఖాస్తులు వచ్చినట్లు అదనపు కలెక్టర్ లు తెలిపారు. ఓదెల మండలం ఇందుర్తి గ్రామానికి చెందిన దొడ్డె ఓదెలు సర్వే నెంబర్ 156 ఖాతా నెంబర్ 1001 లో 33 గుంటల వ్యవసాయ భూమి ప్రభుత్వం ద్వారా పొంది సాగు చేస్తున్నానని, ఇట్టి భూమిని 6 గుంటల మేర ఇతరులు ఆక్రమించారని సర్వేయర్ ద్వారా కొలతలు జరిపి హద్దులు నిర్ణయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఓదెలు మండల తహసిల్దార్ రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. శ్రీరాంపూర్ మండలానికి చెందిన వేనిశెట్టి రమేష్ రెవెన్యూ గ్రామ శివారు సర్వే నెంబర్ 167/ ఏం/2 లోని తన పేరు మీద ఉన్న రెండు ఎకరాల 8 గుంటల భూమి ఇతరులకు అమ్మకుండా ఇనుగాల రాములు ఇబ్బందులకు గురి చేస్తున్నా రని, కావున తనను వేధింపుల నుంచి రక్షించే ఇతరులకు రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా తగు ఆదేశాలు ఇప్పించ గలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా శ్రీరాంపూర్ తాసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. అంతర్గాం మండలం పొట్యాల గ్రామానికి చెందిన మల్లేష్ గత సంవత్సరం తన కూతురి వివాహం చేశానని, కళ్యాణ లక్ష్మి చెక్కు గురించి అంతర్గాం రెవెన్యూ ఇన్స్పెక్టర్ ను అడిగితే నాకు రాదని చెబుతున్నారని, తాను అన్ని విధాల కళ్యాణ లక్ష్మి చెక్కు పొందేందుకు అర్హుడనని, తనకు చెక్కు వచ్చేలా చూడాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారిక రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డర్లు ముందే సిద్ధం చేసుకున్నారా?

- టీజీఈఆర్సీకి విద్యుత్‌రంగ నిపుణులు
- ఎమ్ వేణుగోపాలరావు చురకలు
- మొక్కుబడిగా బహిరంగ విచారణలు
- జెన్‌కో ట్రూఅప్ ప్రతిపాదనలపై పిటిషనర్ల అభ్యంతరాలు

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (టీజీఈఆర్సీ) ముందస్తుగా ఆర్డరు కాపీలు సిద్ధం చేసుకుని, కేవలం మొక్కుబడి కోసం బహిరంగ విచారణలు నిర్వహిస్తున్నదని విద్యుత్‌రంగ నిపుణులు, సెంటర్ ఫర్ పవర్ స్టడీస్ కన్వీనర్ ఎమ్ వేణుగోపాలరావు అన్నారు. ఆర్థిక సంవత్సరం 2022–23కు సంబంధించి టీజీ జెన్‌కో ప్రతిపాదించిన ట్రూఅప్ చార్జీలు, 2024–25 నుంచి 2028–29 ఆర్థిక సంవత్సరాల వరకు ఐదవ నియంత్రణ కాలానికి సంబంధించిన బహుళ వార్షిక టారిఫ్ గైడ్‌లైన్స్ ఫ్రేమ్ చేసేందుకు ఉద్దేశించిన ప్రతిపాదనలపై టీజీఈఆర్సీ నూతన కార్యాలయంలో చైర్మెన్ తన్నీరు శ్రీరంగారావు, సభ్యులు (టెక్నికల్) ఎమ్‌డీ మనోహరరాజు, బండారు కృష్ణయ్య (ఫైనాన్స్) బహిరంగ విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా వేణుగోపాలరావు మాట్లాడుతూ ఈనెల 29తో కమిషన్ కాలపరిమితి ముగుస్తున్నదనీ, ఆలోపే అన్నింటిపై ఆర్డర్లు ఇచ్చేయాలనే అత్యుత్సాహం సరికాదని అభ్యంతరం వ్యక్తం చేశారు.

విద్యుత్ సంస్థలకు చెందిన 9 ప్రతిపాదనలపై కేవలం మూడు వారాల్లో అధ్యయనం, బహిరంగ విచారణలు, ఆర్డర్లు తయారు చేయడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. "ఈనెల 29తో కమిషన్ కాలపరిమితి ముగుస్తుంది. ఈనెల 21 నుంచి 25 వరకు విద్యుత్ సంస్థలు ఇచ్చిన 9 ప్రతిపాదనలపై బహిరంగవిచారణలు నిర్వహిస్తున్నారు. ముందస్తుగా ఆర్డరు కాపీలు సిద్ధం చేసుకుంటే తప్ప, కేవలం రెండు రోజుల్లో ఆర్డర్లు తయారుచేసి, ముద్రించి ఇవ్వడం సాధ్యం కాదు. ఇది సరైన ప్రాక్టీస్ కాదు. బహిరంగ విచారణల పేరుతో మమ్మల్నందర్నీ ఎందుకు పిలుస్తున్నారు. వేం చేసే సూచనల్లో ఏ ఒక్కటీ ఎందుకు మీ ఆర్డరు కాపీల్లో ఉండట్లేదు" అని కమిషన్‌ను ప్రశ్నించారు. "విద్యుత్ సంస్థలు ఆలస్యంగా ఇచ్చిన ప్రతిపాదనల్ని ఆమోదించడమే తప్పు. దాన్ని సమర్థించుకోవడానికి పెనాల్టీలు విధించామని చెప్తున్నారు. ఒకేరోజు జెన్‌కో ట్రూ అప్ ప్రతిపాదనలు, ఐదవ నియంత్రిత కాలానికి సంబంధించిన గైడ్‌లైన్స్ ఫ్రేమ్ చేసే అంశంపై బహిరంగ విచారణలు నిర్వహించడం ఏంటని? అని అడిగారు. గడిచిపోయిన కాలానికి సంబంధించి జెన్‌కో ప్రతిపాదించిన రూ.963 కోట్ల ట్రూఅప్ చార్జీలను తిరస్కరించాలని కోరారు. 2022–23కు సంబంధించి ఇంత ఆలస్యంగా క్లెయిమ్ చేయడం సరికాదన్నారు. కేంద్రప్రభుత్వ విధానాల ప్రకారమే టీజీఈఆర్సీ పనిచేస్తున్నదనీ, ఆ విధానాలన్నీ కార్పొరేట్లకు అనుకూలంగా ఉన్నవేనని చెప్పారు.

ఈఆర్సీ తనకు ఉన్న చట్ట పరిధిలో సామాన్య విద్యుత్ వినియోగదారుల హక్కుల పరిరక్షణ కోసం పనిచేయాలని సూచించారు. జెన్‌కో ఇష్టం వచ్చినట్టు ఖర్చులు చేసి, వాటిని ఇప్పుడు జనం నుంచి వసూలు చేసుకుంటామని చెప్పడం భావ్యం కాదనీ, వారు కచ్చితంగా ఖర్చుల్ని నియంత్రించుకోవాల్సిందేనని స్పష్టం చేశారు. గడచిపోయిన కాలానికి విద్యుత్ సంస్థలు క్లెయిములు చేయడం, దాన్ని ఈఆర్సీ పరిశీలన చేయడం అంటే చనిపోయిన శవానికి పోస్టుమార్టం చేసినట్టే ఉందని అభ్యంతరం వ్యక్తం చేశారు. అంతకుముందు టీజీజెన్‌కో డైరెక్టర్ సచ్చిదానందమూర్తి జెన్‌కో ట్రూఅప్, 5వ నియంత్రిక కాలానికి సంబంధించిన గైడ్‌లైన్స్‌ను ఆమోదించాలని కోరుతూ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ చేశారు. జెన్‌కో ప్రతిపాదనలను వ్యతిరేకిస్తూ 13 పిటీషన్లు దాఖలయ్యాయి. వాటిలో తెలంగాణ స్పిన్నింగ్ అండ్ టెక్స్‌టైల్ మిల్స్ అసోసియేషన్, ప్లాస్టిక్ మ్యానుఫాక్చరర్స్ అసోసియేషన్, ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ సహా పలు సంఘాలు పిటీషన్లు దాఖలు చేశాయి. బహిరంగ విచారణలో ఆయా సంఘాల ప్రతినిధులు తమ అభ్యంతరాలను తెలిపారు. తొలిసారిగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా టీజీఈఆర్సీ పిటీషనర్ల అభ్యంతరాలను స్వీకరించింది.



# పచ్చబొట్టు ఉంటేనే.. వారికి గుర్తింపు

అదిలాబాద్: అడవుల జిల్లాగా పేరొందిన ఆదిలాబాద్ జిల్లాలో అడవిబిడ్డల సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు అందరికన్నా కాస్త భిన్నంగా ఉంటాయి. ఆదివాసిల్లోని తోటి తెగవారు పూర్వకాలం నుంచి పెద్దలు పాటిస్తున్న ఆచార సంప్రదాయాన్ని కులవృత్తిగా నేటికీ కొనసాగిస్తూ తమ సంస్కృతికి జీవం పోస్తున్నారు. తోటి తెగవారిని బిరుదు గోండులు అని కూడా పిలుస్తుంటారు. వీరి కులవృత్తి చుక్కబోట్లు వేయడం.. కిక్రి.. డక్కి.. వాయిద్యాలు వాయించడం.. పాటలు పాడడం.. ఆదివాసీల్లోని కొన్ని తెగలకు తరతరాలుగా తోటి తెగవారు చుక్కబొట్లు వేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలంలోని తోషం గ్రామానికి చెందిన తోటి తెగ ఆదివాసీలు.. తాత ముత్తాతల కాలంగా తమ కుల వృత్తిని నమ్ముకుని నేటికీ తమ సంస్కృతికి జీవం పోస్తున్నారు. తోటి తెగ ఆదివాసీలకు కిక్రి.. డక్కి.. వాయిద్యాలు వాయించడం అలాగే పచ్చబొట్లు (చుక్క బొట్లు) వేసే ఆచారం పూర్వీకుల నుండి కొనసాగుతావస్తోంది. ఆదివాసి తెగలలోని కొన్ని తెగలకు మాత్రమే వీరు పచ్చబొట్లు తమ ఆచార సాంప్రదాయాలకు కట్టుబడి వేస్తూ ఉంటారు. ఆదివాసీల్లోని గోండు, కోలాం, తోటి, నాయకపోడ్ తదితర తెగల వారి శరీరాలపై ఎక్కువగా పచ్చబొట్లు కనిపిస్తూ ఉంటాయి. ఆదివాసుల సాంప్రదాయాల ప్రకారం సూర్యచంద్రుల చిహ్నాలను ఎక్కువగా తమ నుదుటిపైన, చేతులపైన వేసుకుంటారు. అలాగే పువ్వులు, అక్క చెల్లెల అనుబంధం, బావి వద్దకు వెళ్లే సన్నివేశాలు, రథం, తులసి చెట్టు, ఇతర రకాల చుక్కబోట్లను ఆదివాసీలు వేసుకుంటారు.

సూర్య చంద్రులువారి ఆది దైవాలుగా భావిస్తూ ఎక్కువగా ఆ చిహ్నాల పచ్చబొట్లనే వేసుకుంటారు. తోటి తెగ వారు మాత్రమే ఈ చుక్కబొట్లు వేస్తేనే ఈ ఆదివాసీ తెగలవారు చుక్కబొట్లు వేసుకుంటారు ఇతరుల వద్ద వారు వేసుకోరు. ఇది తమ సంస్కృతి... తమ సాంప్రదాయ ఆచార వ్యవహారాలకు కట్టుబడి పూర్వకాలం నుండి నేటికీ ఈ ఆచారం కొనసాగుతావస్తోంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో తోటి తెగల సంఖ్య చాలా తక్కువగా ఉంది. తమ కుల వృత్తి నమ్ముకునే చాలామంది జీవనం కొనసాగిస్తున్నారు. పచ్చబొట్లు వేయడం అంటే ఆషామాషి కాదు.. అడవుల్లో లభించే వనములికలను సేకరించి రంగును తయారు చేస్తారు. ఆముదం నూనెతో దీపం వెలిగించి దానిపై పెంక పెట్టి ఆ పెంకకు పడే మసీని సేకరిస్తారు. ఈ మసిని వీరు తమ భాషలో "కాజుని" అని అంటారు. అలాగే అడవుల్లో లభించే "వెంగూర్ చెక్క".. గోండి భాషలో "బివ్లా చెక్క" అని అంటారు. ఈ మసిని, ఓ కప్పులో వేసి బివ్లా చెక్కను వేసి కొన్నీ నీళ్లు పోసి కలుపుతారు. అప్పుడు ఈ పచ్చబొట్టు యొక్క రంగు తయారవుతుంది. సూదికి చేతిలో పట్టు ఉండేలా దారాన్ని చుట్టి ఈ రంగును వేసే చోట ఓ కట్టేపుల్ల ద్వారా మొదటగా చుక్క వేసి.. ఆపై సూది ద్వారా పచ్చబొట్టు ఉన్న భాగం మొత్తం పొడుస్తుంటారు. కొంతమేర నొప్పిగా ఉంటుంది. కొంత రక్తస్రావము, నీరు బయటకు వస్తుంది కానీ, ఈ పచ్చబొట్టు మిశ్రమ రంగు నీళ్లు పోయగానే అది కనపడదు. ఆపై అది మటుమాయమైపోయి.. శరీరంపై పచ్చగా కనబడుతుంది. ఈ పచ్చని రంగు శరీరంలో జీవం ఉన్నంతవరకు అలాగే ఉంటుంది. ఇదంతా తమ దైవ రహస్యమని పూర్వికులు తమకు అందించిన వరప్రదాయమని, బ్రహ్మరాత నుదుటిపై కనబడదు.. కానీ తోటి తెగవారు వేసిన ఈ పచ్చబొట్టు రాత మాత్రం జీవం ఉన్నంతవరకు శరీరంపై కనిపిస్తుందని ఇది తమ ఆది దైవాల ఆదేశం మేరకే.. నేటికీ తమ సాంప్రదాయాన్ని ఇలా కొనసాగిస్తున్నామని ఈ పచ్చబొట్టు ఉంటేనే తమ ఆడపిల్లలకు పెళ్లి అవుతుందని, పచ్చబొట్టు లేకుంటే పెళ్లి కాదని, ఇది తమ సాంప్రదాయమని ఈ ఆచారం తమ కొన్ని తెగల్లో మాత్రమే ఉందని, ఈ పచ్చబొట్లను తమకు సంబంధించిన కొన్ని తెగలకు మాత్రమే వేస్తామని ఇతరులకు అస్సలు వేయమనితెలిపారు. పచ్చబొట్లు.. చుక్క బొట్లు అని ఇలా తెలుగు భాషలో అంటారు. దీన్నే ఆదివాసీలు తమ భాషలో "సింగార్" అని అంటారు. పూర్వకాలంలో తమ పెద్దలు సింగార్ ఉంటేనే తమ తెగవారిగా గుర్తించేవారని, నేటికీ సైతం అదే ఆచారాన్ని తమ సంస్కృతి సాంప్రదాయాల్లో భాగంగా కొనసాగిస్తున్నారు. తమ ఆది దైవమైన సూర్యచంద్రులను వంశ పారంపర్యంగా కొలుస్తుంటారు. ఆదివాసీలు తమ దేవస్థానాల వద్ద సైతం తెల్లటి వస్త్రంలో ఈ సూర్యచంద్రుల చిహ్నాలను వేస్తుంటారు. అలాగే ఆదివాసీ మహిళలు తమ నుదుటిపైన చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు ఒక చుక్క బొట్టు అయినా సరే.. ఈ సూర్యచంద్రుల చిహ్నాలను తమ ఆచార సంప్రదాయంలో భాగంగా పచ్చని చుక్కబొట్లు వేసుకోవడం ఆనవాయితీగా వస్తోంది. చేతుల పైన ఇతర తమ సాంప్రదాయ చిహ్నాలను బొమ్మలను వేసుకుంటారు. అలాగే ఎవరికైనా నొప్పులు ఉన్నా కూడా ఆ నొప్పులు ఉన్నచోట రెండు మూడు గీతలు ఈ పచ్చని చుక్క బొట్లను వేసుకోవడం వల్ల నొప్పులు సైతం మటుమాయమవుతాయని ఆదివాసీలు చెబుతున్నారు. అలా నొప్పులు మటుమాయమైన విషయాన్ని తోషం గ్రామానికి చెందిన తోడసం మారుతి వివరించారు. తాను చిన్న వయసులో బావిలో పడడం జరిగిందని, అప్పుడు నడుము నొప్పి కాలినొప్పులు అతిగా ఉండేవని, తాను సరిగా నిలబడలేక పోవడం, నడవలేకపోవడం జరిగిందని, అప్పుడు ఆయనకు తన అమ్మమ్మ పచ్చబొట్లను నొప్పులు ఉన్నచోట నడుముపై కాళ్లపై వేయించిందని అప్పటినుండి నొప్పులు మాయమైపోయాయని, తాను ఇప్పుడు వృద్ధ వయసు వరకు వచ్చినప్పటికిని ఎలాంటి నొప్పి లేదని, తాను ఇప్పటికీ మంచిగా నడుస్తూ వెళ్లడం జరుగుతుందని, ఈ పచ్చబొట్లలో తమ అడవుల్లో లభించే వనమూలికల ఔషధ గుణాలు తమ ఆదిదైవం అందించిన వరప్రదాయమని, ఈ చుక్కబొట్ల ద్వారా తమకు ఇలా తమ సంస్కృతి సాంప్రదాయంలో భాగంగాను,, తమ ఆరోగ్యానికి సైతం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. తోటి ఆదివాసి తెగలమైన తమకి ఈ చుక్క బొట్లు వేసే ఆచారం పూర్వకాలం నుండి పెద్దలు అందించిన క్రమంగానే నేటికీ ఇప్పటి కాలం వరకు ఆచార వ్యవహారాన్ని మర్చిపోకుండా పచ్చబొట్లు వేయడం.. అలాగే తాము వేసుకోవడం జరుగుతుందని, ముఖ్యంగా పెళ్లికాని ఆడపిల్లలు కచ్చితంగా ఒక్క చుక్క బొట్టు అయినా వేసుకోవాలని ఇది తమ ఆచారమని చుక్కబొట్టు వేయకుంటే పెళ్లి చేయరని అందుకు ఎవరు ముందు రారని ఖచ్చితంగా పెళ్లి సమయంలోనైనా ఒక్క చుక్క బొట్టు అయినా సరే వేయడం జరుగుతుందని ఇది ఆచార సాంప్రదాయంలో ఒక భాగం అని తోటి ఆదివాసి మహిళ తొడసం నీలాబాయి తెలిపారు. ఆదివాసిల్లోని కొన్ని తెగలు ఆచార సాంప్రదాయంలో భాగంగా ఎక్కువగా యువతులు, మహిళలు ఈ పచ్చబొట్లు వేసుకోవడం జరుగుతుందని, మహిళలు యువతులు తమకిష్టమైన బొమ్మలను వివిధ రకాల చిహ్నాలను వేసుకోవడం జరుగుతుందని, ఎక్కువగా తమ సాంప్రదాయంలో తమ ఆది దైవమైన సూర్యచంద్రులను కొలుస్తూ ఆ చిహ్నాలనే నుదుటిపైన ఎక్కువగా వేసుకోవడం జరుగుతుందని, తోషం గ్రామానికి చెందిన కుమ్ర మధుమిత వివరించారు.

ఇంటర్ చదువుతున్న తాను తొలిసారిగా సూర్యచంద్రుల చిహ్నాల పచ్చబొట్లను నుదుటిపైన అలాగే కుడి ఎడమ కన్నుల పక్కన.. పెదవి కింద సాంప్రదాయ చుక్కలను వేసుకున్నారు. కొంతమంది యువతులు చేతులపైన అక్కా చెల్లెళ్ల బంధము, అలాగే బావి వద్ద నీళ్లకు వెళ్లే దృశ్యము, రథము, తులసి చెట్టు, తదితర చిహ్నాలను సైతం వేసుకుంటారని, ప్రస్తుతం ఇటీవలి కాలంలో ఎక్కువగా యువతి యువకులు ఈ పచ్చబొట్లను వేసుకోవడం లేదని, చదువు రంగాలలో ఉన్న విద్యార్థులు పోలీస్ ఆర్మీ ఉద్యోగాల ఎంపికలో ఈ పచ్చబొట్లు ఉండడం వల్ల రిజెక్ట్ అవుతున్నారని అందుకే పచ్చబోట్లు వేసుకోవడం లేదనన్నారు. ముఖ్యంగా తమ తెగల్లో పెళ్లి కానీ యువతులకు ఖచ్చితంగా ఒక చుక్క చిన్నదైనా సరే పచ్చబొట్టు వేయడం తమ సాంప్రదాయమని, అందుకుగాను ఈ పచ్చబొట్లను అలా వేసుకోవడం జరుగుతుందన్నారు.

# జీవో 29లో ఏముంది.. జీవో 55లో ఏముంది..

హైదరాబాద్: తెలంగాణలో గ్రూప్ 1 గొడవ ముదురుతోంది. పరీక్షలు వాయిదా వేయాలని, జీవో 29 రద్దు చేయాలని కొంత మంది అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. కోర్టులు పరీక్షలు ఆపొద్దని ఉత్తర్వులు ఇచ్చినా.. అభ్యర్థుల ఆందోళన ఆగడం లేదు.తెలంగాణలో గ్రూప్?1 మెయిన్స్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఈమేరకు ఇప్పటికే షెడ్యూల్ ప్రకటించింది టీజీపీఎస్సీ. మరోవైపు పరీక్షలకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ క్రమంలో అభ్యర్థులు గొడవ మొదలు పెట్టారు. గ్రూప్?1 మెయిన్స్ పరీక్షలు రీషెడ్యూల్ చేయాలని, జీవో 29 రద్దు చేయాలని కొంత మంది అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. 2022లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ వచ్చిన తర్వాత తొలిసారి గ్రూప్?1 నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈమేరకు జీవో 55 జారీ చేసింది. అయితే ప్రశ్నపత్రాలు లీకేజీ, పరీక్షల నిర్వహణలో తప్పిదాల కారణంగా నాలుగైదుసార్లు వాయిదా వేశారు. దీంతో అభ్యర్థుల్లో నైరాశ్యం నెలకొంది. ఈ క్రమంలో అసెంబ్లీ ఎన్నికలు వచ్చాయి. ఎన్నికల తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. టీఎస్పీఎస్సీ పేరును టీజీపీఎస్సీగా మార్చింది. పూర్తిగా ప్రక్షాళణ చేసింది. 2023 ఫిబ్రవరి 8న జీవో 29 ప్రకారం గ్రూప్?1 నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆ తర్వాత ప్రిలిమ్స్ పరీక్షలు సజావుగా నిర్వహించింది. షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 21 నుంచి మెయిన్స్ పరీక్షలు జరగనున్నాయి. ఈ తరుణంలో గతంలో జారీ చేసిన జీవో 55తో పోల్చుకుంటే.. జీవో 29 కారణంగా రిజర్వుడు కేటగిరీలకు అన్యాయం జరుగుతుందని కొంత మంది అభ్యర్థులు ఆందోళన ప్రారంభించారు. జీవో 29 రద్దు చేయాలని, అప్పటి వరకు గ్రూప్?1 మెయిన్స్ పరీక్షలు రీషెడ్యూల్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.జీవో 29ను ప్రభుత్వం ఫిబ్రవరి 8న జారీ చేసింది. ఆ తర్వాత గ్రూప్?1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించింది. అప్పటి వరకు జీవో 29పై ఎలాంటి అభ్యంతరాలు తెలుపని అభ్యర్థులు టీజీపీఎస్సీ గ్రూప్?1 ప్రిలిమ్స ఫలితాలు ప్రకటించి.. మెయిన్స్‌కు సంబంధించిన షెడ్యూల్ విడుదల చేశాక జీవో 29 కారణంగా రిజర్వేషన్లు అమలు కావడం లేదని గ్రూప్?1 అభ్యర్థులు కోర్టును ఆశ్రయించారు. పదుల సంఖ్యలో కేసులు వేశారు. అయితే హైకోర్టు సింగిల్ బెంచ్, డివిజనల్ బెంచ్ ఈ పిటిషన్లను కొట్టేసింది. పరీక్ష నిర్వహణకు అనుమతి ఇచ్చింది. ఈ నేపథ్యంలో అక్టోబర్ 21 నుంచి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. అయితే ఇదే రోజు ఉదయం 10:30 గంటలకు జీవో 29 రద్దు పిటిషన్‌పై దేశ సర్వోన్నత న్యాయస్థానంలో విచారణ జరగనుంది. సుప్రీం కోర్టు ఏం చెబుతుంది అన్నది ఉత్కంఠగా మారింది.గ్రూప్?1 ప్రిలిమ్స్‌లో ఉత్తీర్ణులు అయిన వారి నుంచి జీవో 29 ప్రకారం ఒక పోస్టుకు 50 మంది చొప్పున ఎంపిక చేశారు. అభ్యర్థులు సాధించిన మార్కుల ఆధారంగా ఈ ఎంపిక జరిగింది. నోటిఫికేషన్‌లో ఉన్న 563 పోసుటలకు 28,150 మందిని మెయిన్స్‌కు టీజీపీఎస్సీ ఎంపిక చేసింది. ఇక్కడ పూర్తిగా ప్రతిభకు ప్రాధాన్యం ఇచ్చారు. రిజర్వేషన్లను పట్టించుకోలేదు. ప్రిలిమ్స్ మార్కులనే పరిగణనలోకి తీసుకున్నారు. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో 55లో వేరుగా ఉంది. దీనిని పరిగణనలోకి తీసుకుంటే.. ప్రిలిమ్స్‌లోనూ అభ్యర్థులు సాధించిన మార్కులతో సంబంధం లేకుండా రిజర్వేషన్ అమలు చేయాలి. దీంతో రిజర్వుడు కేటగిరీ అభ్యర్థులకు రిజర్వేషన్ కోటాతో పాటు ఓపెన్ కేటగిరీలో అకవాశం ఉంటుంది. అప్పుడు రిజర్వు కేటగిరీల వారిని 50 శాతం, ఓపెన్ కేటగిరీల వారిని 50 శాతం ఎంపిక చేయాలి. దీంతో అభ్యర్థులు భారీగా ఉంటారు. అప్పుడు పరీక్ష నిర్వహణ కష్టతరంగా మారుతుంది. ఓపెన్ కేటగిరీలో ఎంపిక చేస్తే.. ఇతర రాష్ట్రాల అభ్యర్థులు కూడా ఎంపికవుతారు. దీంతో స్థానికులకు అన్యాంయ జరిగే అవకాశం ఉంది అనేది అభ్యర్థుల ఆందోళన.జీవో 29 ప్రకారం ఓపెన్‌లో రిజర్వుడు అభ్యర్థులకు అవకాశం ఉండదు. టాప్ మార్కులు వచ్చినా రిజర్వేషన్‌లో పరిగణనలోకి తీసుకుంటారు. దీంతో తక్కువ మార్కులు వచ్చిన రిజర్వుడు కేటగిరీ అభ్యర్థులు మెయిన్స్‌కు అవకాశం కోల్పోతారు. జీవో 29లో రిజర్వుడు కేటరిగీ అనే పదం తీసేశారు. దీంతో ఓపెన్ ఏటరిగీలో వంద పోస్టులకు 1:50 నిష్పత్తిలో 5వేల మందిని ఎంపిక చేశారు. ఇందులో రిజర్వుడు కేటరిగీ అభ్యర్థులకు అవకాశం లేదు. జీవో 55 ప్రకారం ఓపెన్ పోస్టుల్లోనూ 50 శాతం మంది మాత్రమే ఓపెన్ కేటరిటీ ఉండి..మిగతా 50 శాతం మంది రిజర్వుడు కేటగిరీ ఉండాలి అంటే 2,500 మంది ఓపెన్ కేటగిరీ అభ్యర్థులు,2,500 మంది రిజర్వుడు కేటగిరీ అభ్యర్థులు ఉండాలి. జీవో 29 తో ఈ అవకాశం లభించలేదు. దీనినే అభ్యర్థులు వ్యతిరేకిస్తున్నారు. అయితే జీవో 29 ప్రకారం ఓసీ కేటగిరీలోని అభ్యర్థులకు ఎక్కువ లాభం జరుగుతుంది. 1:50 ప్రకారం 563 పోస్టులకు 28,160 మంది ఎంపిక చేయాల్సి ఉండగా ఓపెన్ కేటగిరీ అభ్యర్థులు 5 వేల మందిని ఎక్కువగా ఎంపిక చేశారు. దీంతో ఓపెన్ అభ్యర్థుల సంఖ్య 31,383కి పెరిగింది. దీంతో ఓసీలకు ఎక్కువ లబ్ధి జరుగుతోంది. బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఇక్కడ అన్యాయం జరుగుతుంది. ఈ నేపథ్యంలోనే జీవో29 రద్దు చేయాలని బీసీ,ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు.

# దేశ ప్రజలు గుండెలపై చేయి వేసుకొని నిద్ర పోతున్నారంటే దానికి కారణం పోలీసులు

**ఎస్ఐబీ, గ్రేహౌండ్స్ లాంటి సంస్థలను ఏర్పాటు చేసి దేశానికే ఆదర్శంగా నిలబడిన తెలంగాణా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి**

**హాజరైన రాష్ట్ర డీజీపీ జితేందర్ పోలీస్ ఉన్నతాధికారులు**

**పోలీస్ అమర వీరుల కుటుంబాలు**

హైదరాబాద్: దేశంలోని 140 కోట్ల ప్రజలు గుండెలపై చేయి వేసుకొని నిద్ర పోతున్నారంటే దానికి కారణం పోలీసులని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా గోషామహల్ లో అమరవీరుల స్థూపానికి సీఎం రేవంత్ రెడ్డి నివాళ్లర్పించారు..అనంతరం ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో అమరులైన పోలీసులందరికి తెలంగాణ తరపున సీఎం రేవంత్ రెడ్డి.నివాళి అర్పించినట్లు తెలిపారు.. ఏ రాష్ట్రమైనా అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లాలంటే శాంతి భద్రతలు అత్యంత కీలకమన్నారు.శాంతిభద్రతలు లేని ప్రాంతంలో పెట్టుబడులు రావు.. తెలంగాణలో పోలీసులు అవసరమైతే తమ ప్రాణాలైనా వదులుతున్నారు కాని శాంతి భద్రతల్లో మాత్రం వైఫల్యం చెందకుండా కాపాడుతున్నారు.. వారికి అభినందనలు అమరులైన పోలీసుల కుటుంబాలను ప్రభుత్వాలు ఆదుకుంటాయనే విశ్వాసాన్ని ఈ కార్యక్రమం ద్వారా కల్గిస్తున్నామన్నారు. అమరులైన పోలీసులకు నివాళులర్పించడం ద్వారా స్ఫూర్తిని నింపుతున్నాం..కె.ఎస్.వ్యాస్, పరదేశి నాయుడు, ఉమేష్ చంద్ర, కృష్ణ ప్రసాద్ లాంటి వందలాది మంది పోలీసు అధికారులు అమరులై శాంతి భద్రతలను కాపాడటంలో స్ఫూర్తిగా నిలిచారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడటంలో అమరులైన పోలీసులకు రాష్ట్రం ఘనమైన నివాళులు అర్పిస్తోంది.. నేరగాళ్లు ఇప్పుడు సరికొత్త పద్ధతుల్లో వస్తున్నారు.. ఎస్ఐబీ, గ్రేహౌండ్స్ లాంటి సంస్థలను ఏర్పాటు చేసి మన రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలబడింది..దేశంలోని పోలీస్ వ్యవస్థ కు తెలంగాణ పోలీస్ ఆదర్శంగా నిలబడింది..సమాజంలో వచ్చే మార్పులను పోలీసులు నిశితంగా గమనించాలి.. సైబర్ క్రైమ్స్ లో చదువుకున్న వారే ఎక్కువగా మోసం చేస్తున్నారు.. క్షణికమైన వాటి కోసం సైబర్ క్రైమ్స్ వలలో పడుతున్నారు.. సైబర్ క్రైమ్స్ కట్టడిలో తెలంగాణ పోలీసుల కృషిని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అభినందించారు.పంజాబ్ లో యువత డ్రగ్స్ కు బానిస అయ్యారు.. ఆ రాష్ట్రం విపత్కర పరిస్థితులు ఎదుర్కొంటోంది.. తెలంగాణలో గత పదేళ్లలో గంజాయి, హెరాయిన్, కొకైన్ లాంటి డ్రగ్స్ వినియోగం బాగా పెరిగింది.. పక్క రాష్ట్రాల నుంచి గంజాయిని రాష్ట్రంలోకి తీసుకువస్తున్నారు.. తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో ను ఏర్పాటు చేసి డ్రగ్స్ ను నియంత్రించడానికి ప్రయత్నిస్తున్నాం.. నార్కోటిక్ బ్యూరోకు కావాల్సిన అన్ని సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుంది.. డ్రగ్స్ నియంత్రణకు పోలీసు శాఖ తీవ్ర కృషి చేస్తోంది.. హైదరాబాద్ లో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంది..ట్రాఫిక్ నియంత్రణలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ను ఉపయోగించాలి..భావోద్వేగం, ఉన్మాదంతో కొందరు మందిరంపై దాడి చేయడం ద్వారా అలజడులు సృష్టిస్తున్నారన్నారు.తెలంగాణ ప్రజలు తెలివైన వారు..ఇలాంటి వాటి పైన అప్రమత్తంగా ఉండాలి. ముత్యాలమ్మ గుడి లో సంఘటన ఆందోళనకరం..వెంటనే నేరానికి పాల్పడిన వారిని అరెస్ట్ చేయడం ద్వారా ఎవరినీ ఉపేక్షించమనే సంకేతాలను పోలీసులు ఇచ్చారు.. నేరాలకు పాల్పడే వారిని తామే శిక్షించాలని కొందరు ప్రయత్నిస్తున్నారు.. నేరాలకు పాల్పడే వారిని శిక్షించడానికి పోలీసులు సిద్ధంగా ఉన్నారు.. మొహర్రం, బక్రీద్, క్రిస్మస్, వినాయకచవితి, హనుమాన్ జయంతి వంటి ఉత్సవాల సమయంలో మౌలిక సదుపాయాలు లేకపోయినా పోలీసులు బాధ్యతలు నిర్వహిస్తున్నారన్నారు.జీతం కోసమే పోలీసులు ఉద్యోగాలు చేయడం లేదు.. శాంతిభద్రతలు తమ బాధ్యతగా భావించి పని చేస్తున్నారు..ఇటీవల జరిగిన పోలీస్ నియామకంలో ఉన్నత విద్య అభ్యసించిన వారు కానిస్టేబుల్, ఎస్.ఐలుగా చేరారు .. గొప్ప లక్ష్యం కోసం యువత పోలీస్ జాబ్స్ లో చేరుతున్నారు. శాంతిభద్రతలు కాపాడటంలో పోలీసుల కృషిని ప్రజలు గుర్తించాలి.. క్రిమినల్స్ తో ఫ్రెండ్లీ పోలీస్ ఉండొద్దు.. కఠినంగా ఉండాలి..బాదితులతోఫ్రెండ్లీగా డాలి..పోలీసులు ఆత్మగౌరవంతో తలెత్తుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోంది.. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ని 50 ఎకరాల్లో ప్రారంభించబోతున్నాం.విద్యతో పాటు స్పోర్ట్స్, గేమ్స్ ను ఇందులో ప్రవేశపెడతాం.. పోలీసు పిల్లల భవిష్యత్తు కు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది..ఒక్క శాతం కూడా తప్పు జరగకుండా పోలీసులు సమన్వయంతో వ్యవహరించాలి..పోలీసులు సహనం కోల్పోకుండా ఓపికతో పనిచేయాలి..విధి నిర్వాహణ లో అమరులైన వారి కుటుంబాలకు పరిహారాన్ని పెంచుతున్నాం.సీనియర్ ఐపిఎస్ అధికారి రాజీవ్ రతన్ చనిపోతే ఆయన కుమారుడికి నిబంధనలు సడలించి గ్రేడ్ టు మున్సిపల్ కమిషనర్ గా అవకాశం ఇచ్చాం..పోలీసులపైన నాకు ప్రత్యేక అభిమానం ఉంది.. ఆత్మగౌరవం తోబతుకుదాం.. పోలీసులు గొప్పగా మాట్లాడుకునేలా పనిచేయాలి.. ఛీత్కరించుకునేలా మన పనులు ఉండొద్దు.ఉన్నతాధికారులు పోలీస్ సిబ్బందికి మౌలిక సదుపాయాలు కల్పించాలి... పోలీసుల గౌరవాన్ని పెంచేలా చర్యలు ఉండాలి.. ఇతరులకు ఖాకీలు ఆదర్శంగా ఉండాలి..

# క్రీడాలతో మానసికోల్లాసం




**-గోదావరిఖని ఏసిపి మడత రమేష్**

**-ఎస్.జి.ఫ్ ఉమ్మడి జిల్లాస్థాయి కరాటే టోర్నమెంట్ ప్రారంభం**

మంథని: క్రీడలు మానసిక ఉల్లాసన్ని కలిగిస్తాయి అని, పిల్లలు చిన్ననాటి నుంచే చదువుతో పాటు క్రీడాలపై ఆసక్తి పెంచుకోవాలని గోదావరిఖని ఏసిపి మడత రమేష్ అన్నారు. గోదావరిఖని ఆర్ సి ఓఏ క్లబ్ లో పెద్దపల్లి జిల్లా ఎస్ జి ఫ్ సెక్రటరీ కొమురోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా 68వ స్కూల్ గేమ్స్ కరాటే పోటీలను ప్రారంభించారు.ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా గోదావరిఖని ఏ సి పి రమేష్ హాజరై మాట్లాడుతూ క్రీడాలతో జ్ఞానం పెరగటంతో పాటు శారీరదారుఢ్యం పెరుగుతుందని, క్రీడా సర్టిఫికెట్ కోటాలో ఉన్నత చదువులు, ఉద్యోగావకాశాలు వస్తాయి అని విద్యార్థులతో అన్నారు. గెలుపొందిన క్రీడాకారులకు ఆయన మెడల్స్, సర్టిఫికెట్స్ ప్రధానం చేసారు.ఎస్ జి ఫ్ కరాటే రాష్ట్రస్తాయి పోటీలకు మంథని జె కె ఏ షోటోఖాన్ కరాటే క్రీడాకారులు ఎంపికయ్యారు.కరాటే ఇనిస్ట్రక్టర్ కోంద్ర నాగరాజు ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కరాటే పోటీలకు అండర్ 14 విభాగంలో వడ్లకొండ శ్రీనిత (-46 కె. జి ) అండర్ 17 విభాగంలో తోట హాసిని (-40 కె. జి ),రాగుల సహస్ర ( -56 కె జి ),బేరా ఆదిత్య తేజ (-40 కె. జి ), పొట్ల శ్రావణ్ కుమార్ (-45 కె. జి ),దుల్గచ్ దేవాన్ష్ (-54 కె. జి ), నివాస్ (-58 కె. జి ),రంగు శ్రీ చరణ్ (-62 కె. జి ) ఎన్నికయ్యారు. గెలుపొందిన విద్యార్థులను ఏసిపి మడత రమేష్ , జె కె ఏ సౌత్ జోన్ ఇంచార్జి రాపోలు సుదర్శన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నూకల బానయ్య , పెద్దపల్లి జిల్లా ఏస్. జి. ఫ్ సెక్రెటరీ కొమురోజు శ్రీనివాస్, పి.ఈ. టి మాధురి, ఇంద్రాణి, శివ, సతీష్, పెద్దపల్లి జిల్లా కరాటే మాస్టర్స్ అభినందించారు.

# చట్టాల్లో మార్పులు రావాలి

సికింద్రాబాద్: కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ హాట్ కామెంట్ చేశారు.. భారత చట్టాల్లో మార్పులు చేయాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ పార్టీ కంటోన్మెంట్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు.. మహిళలపై అత్యాచారాలు జరిగినప్పుడు, దేవాలయాల మీద దాడి జరిగినప్పుడు మాత్రమే హడావిడి చేయడం కాదు, దాడులు జరిగినప్పుడు నిందితుడు ని కఠినంగా శిక్ష పడేలా చట్టాల్లో మార్పులు చేయాలని శ్రీగణేష్ అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి లోకసభలో,

రాజ్యసభలో సరిపడే మెజారిటీ ఉందని, బలం సరిపోకపోతే మేము మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని కాంగ్రెస్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు.. నిందితుడి పై మహారాష్ట్రల్లో ఇప్పటికే ఇలాంటి కేసులు రెండు ఉన్నాయని, అప్పుడే కఠినంగా శిక్షించి ఉంటే ముత్యాలమ్మ గుడి పై దాడి జరిగేది కాదని ఎమ్మెల్యే అన్నారు.. ఇలాంటి ఘటనలు జరిగినపుడు రాజకీయాలు చేయడం సరికాదని హితవు పలికారు.. మహారాష్ట్ర, యూపీ లో బీజేపీ ప్రభుత్వాలే ఉన్నాయని అప్పుడే శిక్షించి ఉంటే ఇపుడు దాడులు జరిగేవా అని ప్రశ్నించారు.. నిందితులకు వెంటనే శిక్ష పడేలా చట్టాలలో మార్పు చేయాలి అని శ్రీగణేష్ అన్నారు...

# మోసం చేసే ప్రైవేటు వ్యాపారులపై చర్యలు



**మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు హెచ్చరిక**

ఖమ్మం : రైతులకు ఇబ్బంది లేకుంగా రెవెన్యూ మార్కెటింగ్ అధికారులే చూడాలని, పత్తి రైతులను మోసం చేసే ప్రైవేటు వ్యాపారులపై చర్యలు తప్పవని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు హెచ్చరించారు. గుర్రాలపాడులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడారు. తెలంగాణ వ్యాప్తంగా 40 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేశారని తెలియజేశారు. వాతావరణ పరిస్థితుల దృష్టా ఈ సారి పత్తి దిగుబడి తగ్గిందని, ఖమ్మం జిల్లాలో 17 లక్షల క్వింటాళ్ల దిగుబడి వస్తుందని అంచనా వేశామన్నారు. ఖమ్మం జిల్లాల్లో తొమ్మిది సిసిఐ కొనుగోలు కేంద్రాలు ద్వారా పత్తి కొనుగోలు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. రైతులు సంప్రదాయ పంటలు నుంచి ఉద్యాన పంటల వైపు మళ్లాలన్నారు. పత్తి, మిర్చి స్థానంలో పామాయిల్ సాగు చేస్తే అధిక లాభం వస్తుందని, రైతులకు గిట్టుబాటు ధర అందించాలనేదే తమ ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు.రైతులు నాణ్యమైన పత్తి తెచ్చి గరిష్ట ధర పొందాలని మంత్రి కొండా సురేఖ సూచించారు. ఎనుమాముల మార్కెట్‌లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు. ఎనుమాముల మార్కెట్‌కు వచ్చిన ప్రతి పత్తి బస్తాను కొనుగోలు చేస్తామని సురేఖ స్పష్టం చేశారు. ఎనుమాముల మార్కెట్‌కు తెల్ల బంగారం పోటెత్తింది. వరంగల్ ఎనుమాముల మార్కెట్‌లో క్వింటాల్ పతి ధర రూ. 7521గా ఉంది.

# కబ్జాలపై శ్వేతపత్రం విడుదల చేయాలి

**- హైడ్రా పేదల జోలికొస్తే ఊరుకోం**
**- మూసీ సుందరీకరణపై అఖిలపక్షం పెట్టి సలహాలు, సూచనలు స్వీకరించాలి**
**- రాష్ట్ర ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలో బీజేపీ, బీఆర్ఎస్**
**- కాంగ్రెస్‌కు మద్దతు మద్దతే.. పోరాటం పోరాటమే : సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎల్పీనేత కూనంనేని సాంబశివరావు**

హైదరాబాద్: హైదరాబాద్‌లో భూ కబ్జాలు, అన్యాక్రాంతం అయిన ఆస్తులపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎల్పీనేత కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. హైడ్రా అత్యుత్సాహంతో అనాలోచితంగా పేదలు, మధ్యతరగతి ప్రజల ఇండ్లను కూల్చడాన్ని తప్పుబట్టారు. దీన్ని ఆసరాగా చేసుకున్న బడాబాబులు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. హైడ్రా భూబకాసురులను వదిలి, పేదల జోలికొస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. మూసీ పునరుజ్జీవనంపై అన్ని పార్టీల నేతలు, మేధావులు, పర్యావరణవేత్తలతో అఖిలపక్ష సమావేశం నిర్వహించి ముందుకెళ్లాలని సూచించారు. బీఆర్ఎస్, బీజేపీలు రాష్ట్ర ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్ర పన్నుతున్నాయనీ, ఇలాంటి చర్యలను తమ పార్టీ ఖండిస్తుందని చెప్పారు. మిత్రపక్షంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు ఉంటుందనీ, అదే సమయంలో ప్రజల, రైతుల సమస్యలపై పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీ జాతీయ కార్యదర్శి, మాజీ ఎంపీ సయ్యద్ అజీజ్ పాషా, జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్య పద్మ, రాష్ట్ర సహాయ కార్యదర్శులు తక్కళ్లపల్లి శ్రీనివాస్, ఎన్.బాలమల్లేష్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. మూసీ పునరుజ్జీవనం అంశంలో పేదలను అడ్డం పెట్టుకుని బీఆర్ఎస్ నేతలు తమ అక్రమ ఆస్తులను కాపాడుకునే పనిలో ఉన్నారన్నారు. మూసీ పరివాహక ప్రాంతాల్లోని పేదలకు పునరావాసం కల్పించాలనీ, ఆ తర్వాతే వారిని అక్కడ నుంచి తరలించాలని సూచించారు. ముందు బడాబాబులు ఆక్రమించుకుని నిర్మించుకున్న భవంతులను నేల మట్టం చేయాలనీ, అప్పుడే హైడ్రాకు ప్రజామోదం లభిస్తుందని చెప్పారు. ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న పేదలందరికీ 58, 59 జీఓల ప్రకారం ఇండ్ల స్థలాలను క్రమబద్ధీకరించాలని కోరారు. కబ్జాలకు పాల్పడి, నిర్మాణాలు చేపట్టి అమ్ముకున్న భూబకాసురుల నుంచి డబ్బులు వసూలు చేసి బాధితులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఖరీఫ్ పంటకు రైతు భరోసా ఇవ్వాలని కోరారు.



గత ప్రభుత్వం మాదిరిగా తప్పించుకునే ప్రయతాన్ని కాంగ్రెస్ సర్కారు చేయొద్దని హితవు పలికారు. రైతు రుణమాఫీపై స్పష్టతివ్వాలనీ, ఈ విషయంలో ప్రతిపక్షాలకు అవకాశం ఇవ్వొద్దని సూచించారు. గ్రూపు-1 మెయిన్స్ పరీక్షపై నిరుద్యోగుల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేయాలని రాష్ట్ర సర్కారును కోరారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్ బకాయిలను వెంటనే విడుదల చేయాలనీ, దీనిపై ఒక పాలసీ తేవాలని సూచించారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు కట్టేందుకు కొత్త ప్రభుత్వం అప్పులు తెస్తున్నదని చెప్పారు. అజీజ్‌పాషా మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా పెద్ద పార్టీలను, నాయకులను చూసి ప్రజలు ఓట్లేసే పరిస్థితి పోయిందనీ, హర్యానా, జమ్మూకాశ్మీర్ ఎన్నికల ఫలితాలే దానికి నిదర్శనమని చెప్పారు. ఆ రాష్ట్రాల్లో స్వతంత్ర, చిన్న పార్టీల అభ్యర్థులు 20 శాతం చొప్పున ఓట్లు సాధించారని గుర్తుచేశారు. అనంతరం అపర్ణ నిర్మాణ సంస్థ బాధితులతో కూనంనేని సమావేశం అయ్యారు. 600 ఎకరాల భూములకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.

# నల్లబారుతున్న పత్తి రైతు

**- అసలే ప్రకృతి వైపరీత్యాలు**
**- దిగుబడిపై దిగులు**
**- వర్షాలతో తీవ్రంగా దెబ్బతిన్న పంట**
**- ప్రారంభానికి నోచని సీసీఐ కేంద్రాలు**
**- ధర పెంచినట్టు చెప్పినా సవాలక్ష కొర్రీలు**
**- తక్కువ ధరకే కొంటున్న దళారులు**





రంగారెడ్డి: ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో 3 లక్షలా 50 వేల ఎకరాలలో పత్తి సాగు చేశారు. రంగారెడ్డి జిల్లాలో లక్షా 76 వేలా 174 ఎకరాలు, వికారాబాద్ జిల్లాలో లక్షా 80 వేల ఎకరాల్లో పత్తి సాగైంది. పత్తి ఏడాదికి ఒక పంట మాత్రమే వస్తుంది. ఈ ఏడాది పంట నష్టం వాటిల్లితే మళ్లీ ఏడాది వరకు ప్రత్యామ్నాయం లేని పరిస్థితి. ప్రతియేటా లాభ, నష్టాలను చవిచూస్తున్నప్పటికీ రైతులు మాత్రం తాము నమ్ముకున్న వ్యవసాయాన్ని విడిచిపెట్టే పరిస్థితి లేదు. చావో-రేవో ఈ భూమినే నమ్ముకుని బతుకుతున్న వారిని అటు ప్రకృతి.. ఇటు ప్రభుత్వాలు వెక్కిరిస్తున్నాయి. పత్తి గింజలు విత్తే సమయంలో సకాలంలో వర్షాలు కురువకపోవడంతో భూమిలో విత్తిన గింజలు మొలకెత్తకుండా మాడిపోయాయి. దాంతో రెండు, మూడు సార్లు విత్తనాలు విత్తాల్సిన పరిస్థితి వచ్చింది. పంట చేతికొచ్చే సయమానికి వర్షాలతో నేలరాలుతోంది. ఇటీవల కురిసిన వర్షాలకు పత్తి నేలరాలడంతో పాటు చెట్టుకున్న పత్తి ఎర్రబారి రంగు మారిపోయింది. కరీంనగర్ జిల్లాలో 42,730 ఎకరాల్లో పత్తి సాగైంది. ఎకరాకు 9 క్వింటాళ్ల దిగుబడి వచ్చినా 3,84,570 క్వింటాళ్లు (38.45వేల మెట్రిక్‌టన్నులు) రావచ్చని అధికారులు అంచనా గట్టారు. ఈ మేరకు జిల్లాలో 9 కేంద్రాల్లో కొనుగోళ్లు జరపాలని సీసీఐ నిర్ణయించింది. అయితే ఇంతవరకూ ఎక్కడా కేంద్రాలను ప్రారంభించలేదు. సీసీఐ ముందుకు రాకపోవడంతో రైతులు దళారులకు తెగనమ్ముకుం టున్నారు. జనగామలో ప్రయివేటు మిల్లుల యజమానులు పలు సాకులు చూపుతూ రూ. 500 నుంచి రూ.1000 తక్కువకు పత్తి కొనుగోలు చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో ఆదిలాబాద్ జిల్లాలో పత్తి తీసి ఇండ్లలోనే ఉంచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. పలుచోట్ల తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వస్తోందని రైతులు ఆవేదన చెందుతున్నారు.

**మద్దతు ధర కరువు**

ప్రభుత్వం పత్తికి మద్దతు ధర కింద క్వింటాలుకు రూ.7,521 నిర్ణయించింది. కానీ ప్రస్తుతం రంగారెడ్డి జిల్లాలో రైతుల నుంచి దళారులు కేవలం రూ.5500కే కొనుగోలు చేస్తున్నారు. కరీంనగర్ జిల్లాలో దళారులు గరిష్టంగా రూ.6500, కనిష్టంగా రూ.6 వేలకే కొనుగోలు చేస్తున్నారు. సీసీఐ కేంద్రాల ద్వారా ప్రభుత్వం రైతుల నుంచి పత్తి సేకరించాల్సి ఉన్నప్పటికీ కొనుగోలు కేంద్రాలు నేటికీ ప్రారంభించలేదు. ఏటా పత్తి దిగుబడి ప్రారంభమయ్యే నాటికి కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేసి ఉంచాల్సిన బాధ్యత కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) అధికారులపై ఉంటుంది. ఈ ఏడాది పత్తి సీజన్ ప్రారంభమైనా కొనుగోలు కేంద్రాల ఏర్పాటు పట్ల సీసీఐ నిర్లక్ష్యం వహిస్తోంది. అక్కడక్కడ ఒకట్రెండు సెంటర్లు ప్రారంభించినప్పటికీ స్పిన్నింగ్ మిల్లర్స్ యాజమాన్యం చెప్పిన ధర తప్ప, ప్రభుత్వ మద్దతు ధర ఇవ్వకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. జనగామ జిల్లాలో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయలేదు. ఇది పత్తి మిల్లుల యజమానులకు వరంగా మారింది. మరోవైపు సీసీఐ నిబంధనలూ కఠినతరంగానే ఉన్నాయి. 8శాతం తేమ ఉండి పింజ 30.5 నుంచి 29ఎంఎం ఉంటేనే కనీస మద్దతు ధర కింటాకు రూ.7521 చెల్లిస్తుంది. తేమశాతం 12గా ఉండి పత్తికి 28.5 నుంచి 27.5 ఎంఎం ఉన్న పింజకు రూ.7124 చెల్లిస్తామని చెప్పింది.తేమ ఒక శాతం పెరిగితే ఎమ్మెస్పీలో ఒక శాతం అంటే రూ.75.21 తగ్గిస్తుంది. ఈ నేపథ్యంలో సీసీఐ కేంద్రాల్లో కనీస మద్దతు దొరికే పరిస్థితిలేదు. ప్రస్తుతం పత్తిలో 25 నుంచి 30శాతం తేమ వస్తుండగా.. సీసీఐ కూడా దీపావళి తరువాతనే కొనుగోళ్లు ప్రారంభించే అవకాశం కనిపిస్తోంది. దీంతో సీసీఐ లెక్కలజోలికి పోకుండా వచ్చిన కాడికి సై అన్నట్టుగా నష్టానికి అయినా దళారులిచ్చే తక్కువ ధరకే రైతులు అమ్ముకుంటున్నారు.

# త్వరలో సీఎన్‌జీ ధరల సెగ..

**- కిలోపై రూ.6 వరకు పెరగొచ్చు**




న్యూఢిల్లీ: పర్యావరణ అనుకూల ఇంధనం సీఎన్‌జీపై కేంద్రం భారీగా ధరలు పెంచే పనిలో ఉంది. రాబోయే రోజుల్లో సీఎన్‌జీ వాహన వినియోగదారులపై కిలోకు ధర రూ.4 నుంచి రూ.6 వరకు పెంచనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఎక్సైజ్ సుంకం తగ్గించడంతో పెరుగుతున్న సీఎన్‌జీ ధరలను నియంత్రించేందుకు ప్రయత్నిస్తున్నట్లుగా తెలిపాయి. సిఎన్‌జి సరఫరాలో ప్రభుత్వం 20శాతం కోత విధించింది. లెగసీ ఫీల్డ్ నుంచి ఉత్పత్తి చేసిన గ్యాస్ నగరాల్లోని రిటైల్ గ్యాస్ సరఫరాదారులకు పంపిస్తారు.

ఈ గ్యాస్ సరఫరాలో ఏటా 5 శాతం కోత విధిస్తూ వస్తున్నారు. దీంతో సరఫరా తగ్గిపోవడంతో సీఎన్‌జీ ధర పెరగనుంది. ఈ నేపథ్యంలోనే రాబోయే రోజుల్లో ధరలు పెరిగే అవకాశం ఉంది. త్వరలోనే మహారాష్ట్ర, జార?ండ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. ఆ తర్వాత ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. ఈ క్రమంలో పెరుగుతున్న ధరలను కట్టడి చేసేందుకు ప్రభుత్వం సీఎన్‌జీ పై ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రస్తుతం సీఎన్‌జీ పై 14 శాతం ఎక్సైస్ సుంకం అమల్లో ఉంది. దీన్ని తగ్గించినట్లయితే, రిటైలర్లు పెరిగిన ధరను వినియోగదారులకు బదిలీ చేయాల్సిన అవసరం లేదని సంబంధిత వర్గాలు తెలిపాయి. ముంబయి, ఢిల్లీతో పాటు పలు నగరాల్లోనూ సీఎన్‌జీ పై ఆధారపడి అధికంగా వాహనాలు నడుస్తున్నాయి. ఈ క్రమంలో ధరల ప్రభావం ఓటర్లపై పడకుండా చూడాలని ప్రభుత్వం భావిస్తుందని.. ఈ క్రమంలోనే సెంట్రల్ ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించే ఆలోచనలు ఉన్నట్లు చర్చ జరుగుతున్నది. కాగా.. ఆయా రాష్ట్రాల ఎన్నికలు ముగియగానే సీఎన్‌జీ పై మళ్లీ ధరలు పెంచే అవకాశం ఉందని అనుమానాలు బలంగా వినపడుతోన్నాయి.

# త్వరలో హైదరాబాద్-యాదాద్రి ఎంఎంటీఎస్ పనులు

**- కేంద్ర బొగ్గు గనుల శాఖమంత్రి జి.కిషన్ రెడ్డి**
**- చర్లపల్లి రైల్వే టెర్మినల్ సందర్శన**



కాప్రా: హైదరాబాద్-యాదాద్రి ఎంఎంటీఎస్ పనులు త్వరలోనే ప్రారంభిస్తామని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను ఎంపీ ఈటల రాజేందర్, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.వి.ఎస్.ఎస్ ప్రభాకర్, రైల్వే అధికారులతో కలిసి ఆదివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. చర్లపల్లి రైల్వే స్టేషన్‌ను స్టేట్ ఆఫ్ ఆర్ట్ టెక్నాలజీతో నిర్మాణం చేశామని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి తెలంగాణకు రైల్వేల విషయంలో అన్యాయం జరిగిందన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చాక నూతన రైల్వే లైన్ల నిర్మాణంలో చొరవచూపి అభివృద్ధి చేస్తున్నదని తెలిపారు. హైదరాబాద్‌లో సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడతోపాటు అదనంగా చర్లపల్లి నాలుగో నూతన రైల్వే స్టేషన్‌గా రాబోతుందని తెలిపారు. దాంతో నగరంలో ట్రాఫిక్ తగ్గుతుందని చెప్పారు. ప్రధాని నేతృత్వంలో ఈ రైల్వే స్టేషన్‌ను తక్కువ సమయంలో నిర్మించామని, ఇప్పటికే 98 శాతం పూర్తయ్యిందని తెలిపారు. చర్లపల్లి రైల్వే స్టేషన్ నిర్మాణానికి రూ. 430 కోట్లు ఖర్చు చేసినట్టు చెప్పారు. రైల్వే ట్రాక్ నిర్మాణంతో పాటు కొత్త టెక్నాలజీతో అన్ని సదుపాయాలు కల్పించామన్నారు.

చర్లపల్లి రైల్వే స్టేషన్ నుంచి వెళ్లడానికి కనెక్టివిటీ రోడ్లను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలన్నారు. భరత్ నగర్, మహాలక్ష్మీ నగర్ వైపున 80 అడుగుల మేర రోడ్లు కావాలని సూచించారు. దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం మాస్టర్ ప్లాన్ తయారు చేసిందని, వెంటనే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో రైల్వే ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ప్రధాని మోడీ రైల్వే కవచ్ వ్యవస్థను తెలంగాణలో ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టారని, అందుకు ప్రధానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

వందే భారత్ రైళ్లు డిల్లీ తర్వాత తెలంగాణలోనే ఎక్కువగా ఉన్నాయన్నారు. త్వరలో వందే భారత్ రైళ్లలో స్లీపర్ కోచ్‌లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. తెలంగాణలో అమృత్ పథకం కింద 40 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నామని, రూ. 715 కోట్లతో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను, రూ. 429 కోట్లతో నాంపల్లి రైల్వే స్టేషన్‌ను, రూ. 430 కోట్లతో చర్లపల్లి రైల్వే స్టేషన్‌లను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. అలాగే రూ. 521 కోట్లతో కాజీపేట్‌లో రైల్ మ్యానుఫాక్చర్ యూనిట్‌ను ప్రారంభించి నట్టు చెప్పారు. తెలంగాణలో 346 కిలోమీటర్ల మేర రైల్వే లైన్లతో పాటు 369 కిలోమీటర్ల మేర సింగిల్, డబుల్ లైన్లను నిర్ణయించామన్నారు.

# స్కానింగ్ సెంటర్ లో దారుణాలు

నిజామాబాద్: కామారెడ్డి జిల్లాలో స్కానింగ్‌లకు సంబంధించిన అంశాలు తీవ్ర వివాదాస్పదంగా మారుతున్నాయి. గతంలో దొంగ సర్టిఫికేట్లతో ఆస్పత్రులు నడుపుతున్నట్లు.. వాటిలో లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లు గుర్తించిన పోలీసులు, వైద్యశాఖ అధికారులు.. ఇప్పుడు మరో కొత్త రకం దారుణాలను వెలుగులోకి తెచ్చారు. కామారెడ్డి జిల్లాలోని రాజంపేట్ పరిధిలో మొబైల్ వైద్య పరీక్షల ముసుగులో లింగ నిర్ధారణ టెస్టులు చేస్తున్న ముఠా ఆట కట్టించారు.పోర్టబుల్ స్కానింగ్ మిషన్ ద్వారా ఇళ్ల దగ్గరే.. లింగ నిర్ధారణ పరీక్షలు.. అబార్షన్‌లు చేస్తున్నట్లు గుర్తించి రవీందర్ అనే వ్యక్తిని ఇటీవల పోలీసులు అరెస్టు చేశారు. అతని విచారణ తర్వాత తాజాగా.మరో ఐదుగుర్ని అదుపులోకి తీసుకున్నారు. వేర్వేరుగా దర్యాప్తు చేసిన పోలీసులు, వైద్యాధి కారులు.. నిందితులు చెప్పిన వాస్తవాలతో షాక్ అయ్యారు. మూడు ప్రైవేట్ ఆస్పత్రుల్లో 35కు పైగా అబార్షన్లు చేసినట్లు తేల్చారు.ఈ ముఠా.. లింగ నిర్ధారణకు 15 వేలు.. అబార్షన్‌కు 70 వేలు వసూలు చేస్తున్నట్లు గుర్తించారు. ప్రధానంగా.. కామారెడ్డి జిల్లాలోని రాజంపేట్ పీహెచ్‌సీ కేంద్రంగానే లింగ నిర్ధారణ టెస్టులు జరిగినట్లు కొందరు వైద్య శాఖ సిబ్బంది సహకరించినట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.పోలీసు ఎంక్వైరీ తర్వాతే ఈ వ్యవహారం తమ దృష్టికి వచ్చిందన్నారు రాజంపేట్ పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ విజయమహాలక్ష్మి. దీనికి సంబంధించి గతం లో ఓ సారి డీఎంహెచ్‌వో హెచ్చరించడడంతో అప్పటినుంచి అప్రమత్తంగానే ఉన్నామని చెప్పారు. సబ్ సెంటర్ల నుంచి అబార్షన్ లిస్టులు తీసుకున్నామని.వాటిలో ఇలాంటి కోణాలు లేవని.. సాధారణంగా జరిగిన అబార్షన్‌లే రెండు, మూడు గుర్తించామని తెలిపా రు. అయితే.. ప్రస్తుతం నిందితులు వాడిన పోర్టబుల్ స్కానింగ్ మిషన్ కావడంతో ఎక్కడెక్కడ టెస్టులు చేశారనేది ఇంకా తేలాల్సి ఉందన్నారు రాజంపేట్ పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్. అటు.. నిందితులు వాడిన సోనోగ్రాఫ్ స్కానింగ్ మిషన్‌కు లైసెన్స్ ఉన్నట్లు చెప్తున్నప్పటికీ.. దానికి సంబంధించిన ఆధారాలను వెరిఫై చేయాల్సి ఉందన్నారు పోలీసులు.

# 29 జీవోను రద్దు చేయాల్సిందే

**- గ్రూప్-1 అభ్యర్థులపై లాఠీచార్జికి ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఖండన**

హైదరాబాద్: గ్రూప్-1 అభ్యర్థులకు నష్టం చేసే జీవోనెంబర్ 29ని రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాల్సిందేనని ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీలు డిమాండ్ చేశాయి. హైదరాబాద్‌లోని ఆర్టీసి క్రాస్‌రోడ్‌లో 29 జీవో ప్రతుల దహనం కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కోట రమేష్, ఆనగంటి వెంకటేష్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్ మాట్లాడుతూ గ్రూప్-1 పరీక్షలో ప్రస్తుతం అవలంబిస్తున్న 29 జీవో ప్రకారం జనరల్ కోటాలో ఎంపికైన రిజర్వుడు అభ్యర్థులను జనరల్ కోటాలో పరిగణించకుండా రిజర్వుడు కోటాలోనే పరిగణించడంతో రిజర్వుడు అభ్యర్థులు నష్టపోతున్నారని అన్నారు. రాష్ట్రంలో 55 జీవో ప్రకారమే గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కోర్టు కేసుల్లేకుండా అభ్యర్థులందరీ సమస్యలు పరిష్కరించి పకడ్బందీగా నిర్వహించాలని కోరారు. యూపీఎస్సీ తరహాలోనే ప్రిలిమ్స్ హాల్ టికెట్ నెంబర్లతోనే మెయిన్స్ ఆన్సర్ బుక్‌లెట్లపై ముద్రించి పరీక్ష నిర్వహించాలని సూచించారు.



29 జీవోను రద్దు చేయాలని కోరుతూ పోరాటం చేస్తున్న అభ్యర్థులను కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ అరెస్టులు, పోలీసులు లాఠీచార్జీ చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ప్రశ్నిస్తున్న వారిపై నిర్బంధాలు ప్రయోగించకుండా సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. గ్రూప్-1 అభ్యర్థులకు నష్టం చేసే విధంగా ఉన్న 29 జీవోను తక్షణమే రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.

# యాసిడ్ తో పాల తయారీ...

హైదరాబాద్: హైదరాబాద్ లో కల్తీ మాఫియా రెచ్చిపోతుంది. అక్రమ సంపాదనే ధ్యేయంగా వ్యాపారులు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో కల్తీపాలను తయారు చేస్తున్న ముఠా గుట్టురట్టు అయ్యింది. మేడిపల్లిలో నకిలీ పాలు తయారు చేస్తున్నారన్న పక్కా సమాచారంతో.. పాల తయారీ కేంద్రంపై మల్కాజ్‌గిరి ఎస్‌వోటీ పోలీసులు దాడులు జరిపారు. పౌడర్‌తో నకిలీ పాలు తయారు చేస్తున్న గజేందర్ సింగ్ రాజ్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు.పోలీసుల చేసిన తనిఖీల్లో..300 కేజీల పన్నీరు, 4 వేల 500 లీటర్ల రిఫైండ్ ఆయిల్, 750 లీటర్ల అసిటిక్ యాసిడ్, 15 లీటర్ల గ్లూకోజ్ లిక్విడ్‌ను సీజ్ చేసారు. దాంతో పాటు 16 వేల 250 కేజీల స్కిమ్డ్ మిల్క్ పౌడర్‌ను ఎస్‌వోటీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గజేందర్ పై కేసు నమోదు చేసి పీఎస్‌కు తరలించారు. పీర్జాదిగూడా ప్రాంతంలోనే కాకుండా బోడుప్పల్, ఉప్పల్ ప్రాంతాల్లోనూ పాలు సరఫరా చేస్తున్నట్టు గుర్తించారు.ఇదిలా ఉంటే మరోవైపు.. జనాల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాయి చికెన్ సెంటర్లు. కుళ్లి పోయిన చికెన్ యధేచ్ఛగా అమ్మేస్తున్నాయి. సికింద్రాబాద్ బేగంపేట్ ప్రకాష్ నగర్‌లో నార్త్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసుల సోదాల్లో భయంకరమైన విషయాలు బయటకొచ్చాయి. బాలయ్య చికెన్ సెంటర్‌లో కుళ్లిన కోడి మాంసం బయటపడింది. కోడి ఎముకలకు కెమికల్స్ కలిపి ఫాస్ట్ ఫుడ్ సెంటర్లకు.. జనతా బార్లకు అమ్మేస్తున్నారు .టాస్క్ ఫోర్స్ పోలీసులు, జీహెచ్ఎంసీ ఫుడ్ సేఫ్టీ విభాగం అధికారుల కలిసి ఆకస్మిక తనిఖీలు చేశాయి. బాలయ్య చికెన్ సెంటర్ లో తనిఖీలు నిర్వహించగా కుళ్ళిన కోడి మాంసంంతోపాటు కొవ్వు పదార్థాలు దొరికాయి. ఏడు క్వింటాళ్ల కుళ్ళిన చికెన్‌ను స్వాధీనం చేసుకున్నారు. బాలయ్య చికెన్ సెంటర్‌కు తాళాలు వేశారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**